తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 29
పేజీలు - 8
వెల- రూ 5:00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 18, జూన్-2023

## తండాలను పంచాయితీలు చేసిన ఘనత కెసిఆర్‌ది


2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# హైదరాబాద్‌పై బిజెపి కన్ను



హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా చేయాలన్న అంశాన్ని మెల్లగా ప్రజల్లోకి తీసుకు వచ్చే ప్రయత్నాలను బీజేపీ మొదలు పెట్టింది. దీనిని మెల్లగా సెంటిమెంటుగా తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. రెండో రాజధాని చేయాలంటే.. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాల్సి ఉంటుంది. హఠాత్తుగా.. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఈ వ్యవహారంపై బిజెపి చేస్తున్న ఆలోచనగా కనిపిస్తోంది. ఎందుకు ఇప్పుడే అంటే మరో ఐదు నెల్లలో ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఎందుకు ప్రస్తావించారన్నది కూడా ఆలోచించాలి. గవర్నర్‌గా పదవీకాలం ముగిసిన తర్వాత సైలెంట్‌గా ఉన్న విద్యా సాగర్‌రావు హఠాత్తుగా తెరపైకి వచ్చారు. హైదరాబా ద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న ఆలోచనను బయటపెట్టారు. బిజెపి నేతల ఆలోచన లేకుండా ఏ ప్రకట నా చేయరు. అంబేద్కర్ కూడా అదే కోరుకున్నారని చెప్పుకొచ్చారు. దీనిపై పార్టీలన్నీ ఆలోచిం చాలని పిలుపునిచ్చారు.

- తెరపైకి వ్యూహాత్మకంగా రెండో రాజధాని అంశం
- హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసే కుట్రలు
- ఇలాంటి ప్రతిపాదనకు బిఆర్ఎస్ అడ్డుపడే ఛాన్స్



వివరాలు 2లో..

# వాయుసేన సేవలు అద్భుతం

- సరికొత్త సాంకేతికతో సవాళ్లకు సమాధానం
- కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ ముఖ్య అతిథిగా రాష్ట్రపతి
- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : టర్కీ భూకంప సహాయ చర్యలో భారత వాయుసేన బాగా పని చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. కరోనా సమయంలోనూ వాయుసేన అద్భుతంగా పని చేసిందని కొనియాడారు. మిగతా 2లో..

## కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్‌వన్ కంపెనీ



- వరంగల్ పర్యటనలో మంత్రి కెటిఆర్
- వస్త్ర పరిశ్రమల నిర్మాణ పనులకు శంకుస్థాపన

వరంగల్,జూన్17(ప్రజామంటలు) : మంత్రి కేటీఆర్ వరంగల్ జిల్లాలో పర్యటించారు. గీసుకొండ మండలంలోని శాయం పేటలో ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్‌వన్ కంపెనీ ఎవర్ టాప్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటు చేస్తున్న వస్త్ర పరిశ్రమల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భూమిపూజ అనంతరం కంపెనీ ప్రతినిధులు, పార్కులో వస్త్ర పరిశ్రమలను నిర్మిస్తున్న ఇతర ప్రతినిధులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో టెక్స్‌టైల్ పార్కుకు చేరుకున్న మంత్రి కేటీఆర్‌కు మంత్రి ఎర్రబెల్లి, యంగ్‌వన్ కంపెనీ ప్రతినిధులు స్వాగతం పలికారు. టెక్స్‌టైల్ పార్కులో యంగ్‌వన్ కంపెనీకి ఇటీవల 298 ఎకరాలను కేటాయించింది. తమ వస్త్ర పరిశ్రమల్లో 11,700 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం కల్పించనున్నట్లు సౌత్‌కొరియాకు చెందిన యంగ్‌వన్ కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. పరోక్షంగా మరో 11,700 మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. యంగ్‌వన్ కంపెనీ టెక్స్‌టైల్ పార్కులో రూ.840 కోట్ల పెట్టనుంది. అనంతరం మంత్రి కేటీఆర్ ఖిలా వరంగల్‌కు వెళ్లనున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఆజంజాహీ మిల్స్ గ్రౌండ్‌లో సమీకృత జిల్లా కార్యాలయాల మిగతా 2లో..

# మణిపూర్‌లో చల్లారని ఆగ్రహజ్వాల

- విధ్వంసానికి దిగిన నిరసనకారులు
- తెల్లవారు జాము వరకు కాల్పుల మోత

ఇంఫాల్,జూన్17 : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పరిస్థితులు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా రెండు తెగల మధ్య చెలరేగిన ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ హింసకు ఇప్పడప్పుడే తెరపడేలా కనిపించడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకీ మరింత క్షీణిస్తున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి రాష్ట్రంలో మరోసారి హింస చెలరేగింది. క్వక్తా కాంగ్వై ప్రాంతాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. తాజా ఘర్షణలతో శనివారం తెల్లవారుజామున వరకు కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు భారీ సంఖ్యలో గుంపుగా తరలివచ్చి విధ్వంసానికి యత్నించడం వంటి పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ఆర్మీ, పోలీసు అధికారులు తెలిపారు. స్థానికంగా ఉన్న అడ్వాన్స్ హాస్పిటల్ సమీపంలోని ప్యాలెస్ కాంపౌండ్ వద్ద ఓ అల్లరి మూక నిప్పంటిచడానికి ప్రయత్నించిందని.. ఆ మూకలో దాదాపుగా వెయ్యిమంది వరకు ఉన్నారని అధికారులు తెలిపారు. బాష్పవాయువు, రబ్బర్ బు÷-లలెట్లను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు గాయపడినట్లు చెప్పారు. మణిపూర్ యూనివర్సిటీ సమీపంలో కూడా కొందరు గుంపుగా ఏర్పడి విధ్వంసానికి యత్నించినట్లు తెలిపారు.

మరోవైపు సుమారు 300 నుంచి 400 మంది గుంపుగా వచ్చి ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని ఇరింగ్బామ్ పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆయుధాలను లూటీ చేసేందుకు విఫలయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ, అస్సాం రైఫిల్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, రాష్ట్ర పోలీసు యంత్రాంగం సంయుక్తంగా ఈ దాడుల్ని భగ్నం చేసినట్లు వెల్లడించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో అర్ధరాత్రి వరకు ఎ÷-లాగ్ మార్చ్ చేపట్టినట్లు తెలిపారు.మరోవైపు ఆందోళన కారులు స్థానికంగా ఉన్న బీజేపీ నేతల ఇళ్లపై దాడులకు పాల్పడుతున్నారు. రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు సహా, స్థానిక ఎమ్మెల్యేలు, పలువురు బీజేపీ నేతల ఇళ్లపై పెట్రో బాంబులతో దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం (బుధవారం రాత్రి) ఆ రాష్ట్రంలోని ఏకైక మహిళా మంత్రి ఇంటికి ఆందోళన కారులు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి కూడా ఆందోళన కారులు చెలరేగిపోయారు. ఇంఫాల్‌లోని కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి ఆర్కే రాజన్ సింగ్ ఇంటిపైకి గురువారం రాత్రి అల్లరి మూక బాంబు దాడికి పాల్పడింది. భద్రతా సిబ్బంది, అగ్నిమాపక శాఖ సకాలంలో మంటలను ఆపడంతో పెద్ద నష్టం తప్పింది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ఇంఫాల్ వెస్ట్ లోని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు శారదా దేవి నివాసం వద్ద ఆందోళన కారులు విధ్వంసానికి యత్నించారు. సైన్యం, పోలీసు యంత్రాంగం వారిని అడ్డుకుంది. మణిపూర్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత నెలలో మైతీ సామాజిక వర్గానికి ఎస్టీ హోదా ప్రకటించింది. అయితే నాగా, కుకీ సామాజిక



వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో మే 3న మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. నాటి నుంచి గత నెలకుపైగా కొనసాగుతున్న అల్లర్లు, హింసాత్మక సంఘటనల్లో సుమారు 120 మందికిపైగా పౌరులు మరణించారు. 350 మందికి పైగా గాయపడ్డారు. 50 వేల మందికిపైగా ప్రజలు నిరాశ్రయలయ్యారు.

# కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి

### కాంగ్రెస్‌లో చేరడంపై స్పష్టత ఇచ్చిన నేతలు

### 30న కాంగ్రెస్ ఖమ్మం సభలో పార్టీకి పొంగులేటి

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది. ఆయన ఏ రోజు కాంగ్రెస్‌లో చేరబోతున్నారనే దానిపై కూడా స్పష్టత వచ్చింది. ఈ నెలాఖరున అంటే జూన్ 30న పొంగులేటి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావు తదితరులు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఈనెల 22న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



గాంధీతో పొంగులేటి, జూపల్లి, కూచుకుళ్ల దామోదర రెడ్డి, పిడమర్తి రవి తదితరులు భేటీ కానున్నారు. భేటీ అనంతరం తెలంగాణలో వేర్వేరు బహిరంగ సభల్లో పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. మిగతా 2లో..

# 2047 నాటికి భారత్ నంబర్ వన్


### ప్రపంచం నలు మూలలా భారత్ టెక్కీలు

### జీఎఫ్ఎస్టీ సదస్సులో చంద్రబాబు



హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : ప్రపంచ దేశాల్లో 2047 నాటికి ఇండియన్స్ నెంబర్‌వన్‌గా ఉంటారని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో డీప్ టెక్నాలజీస్ అంశంపై జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో మిగతా 2లో..


## ప్రజానాడి




## లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన విసి

- తెలంగాన వర్సిటీ విసి ఇంట్లో 8 గంటలపాటు సోదాలు
- పలు కీలక పత్రాలు స్వాధీనం... అనంతరం అరెస్ట్

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) :నిజామబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీవైస్ చాన్స్‌లర్ దాచేపల్లి రవీందర్ గుప్తా ను ఏసీబీ అధికారులు శనివారం సాయంత్రం అరెస్టు చేశారు. తార్నాకలోని ఆయన నివాసంలో దాదాపు 8 గంటల పాటు సోదాలు నిర్వహించిన అనంతరం రవీందర్ గుప్తాను అరెస్టు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. రవీందర్ గుప్తాను ఏసీబీ అధికారులు ఆస్పత్రికి తరలించారు. తరవాత ప్రత్యేక ఏసీబీ కోర్టులో రవీందర్ గుప్తాను అధికారులు హాజరు



పరచనున్నారు.నిజామాబాద్ జిల్లా పరిధిలోని భీమ్‌గల్‌లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు వీసీ రవీందర్ గుప్తా రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. హైదరాబాద్‌లోని తార్నాకలో ఉన్న తన నివాసంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని భీమ్‌గల్‌లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు

మిగతా 2లో..

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు

### ఎత్తివేయాలని డిజిపికి సిఎం కెసిఆర్ ఆదేశం



## రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

హైదరాబాద్,జూన్17 (ప్రజామంటలు) : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆలమూరు మండలం మడికి వద్ద జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన కారు.. టాటా మ్యాజిక్ వ్యాన్‌ను




ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు మిగతా 2లో..

# బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు

- సోదాల్లో ఎక్కడా అక్రమాల గుర్తించేదు
- ఐటి అధికారులకు పూర్తిగా సహకరించాం
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు చేస్తున్నారని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సోదాలు చేపట్టిన ఐటీ అధికారులకు అన్ని రకాలుగా సహకరించామన్నారు. వాళ్ళు వచ్చిన గంటన్నరలోపే పూర్తి వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా మూడురోజులు ఏదో సాధించాలని కాలయాపన చేశారని విమర్శించారు. నోటీసులు ఇచ్చి వెళ్లారని... మళ్ళీ అవసరమైతే రావాలని చెప్పారని అన్నారు. రియల్ ఎస్టేట్, డెవలపింగ్ తప్ప ఏ వ్యాపారాలు తనకు లేవన్నారు. బ్యాంక్ లాకర్లు తెరిచారన్నారు. తనపై మీడియాలో వచ్చేవి అబద్దాలని... తాను కొన్న ఆస్తులపై వివరాలు తీసుకున్నారని తెలిపారు. ఏదో ఊహించుకుని ఐటీ అధికారులు వచ్చారు... కానీ ఏమీ దొరకలేదన్నారు. ఐటీ అధికా రులకు తమ సీఏ పూర్తి వివరాలు ఇచ్చారన్నారు. మంగళవారం రోజు రమ్మని నోటీసుల్లో తెలిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొ న్నారు. గత మూడు రోజులుగా నాపై కుట్ర పూరితంగానే ఐటీ జరుగుతు న్నాయి. నాపై వచ్చిన ఆరోపణలు నిజం కాదు. ఐటీ సోదాలు జరిగిన మొదటి రోజే ఒక గంటన్నరలోనే పూర్తి అయ్యాయి. నాపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా ఈ ఐటీ దాడులు. 1998 నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను.. నాకు ఎలాంటి మైనింగ్ వ్యాపారాలు లేవు. ఐటీ అధికారులకు వారికి అనుకూలమైన సమాచారం రాకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగారు. విచారణలో భాగంగా ఎప్పుడు పిలుచినా వెళ్ళడానికి సిద్ధం. నాకోసం మూడు రోజులుగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు అందరికి ధన్యవాదాలు అని పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా.. బీఆర్ఎస్ ఎమ్మె ల్యే పైళ్ల శేఖర్ ఇంట్లో ఐటీ సోదాలు ముగి శాయి. గత మూడు రోజులుగా ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిం చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీలపై ఐటీ దృష్టి పెట్టిం ది. సోదాల్లో కీలక మైనా సమాచారాన్ని అధికారులు సేకరించారు. ఎమ్మెల్యేకు కంపెనీలు, వ్యాపార వ్యవహా రాలు, వారు చెల్లిస్తోన్న పన్నులకు మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ శాఖ పరిశీలించినట్లు తెలుస్తోం ది. తీర్థా గ్రూప్‌కు డైరెక్టర్‌గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యే లకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలను గుర్తించినట్టు సమాచారం. ఇద్దరు ఎమ్మెల్యేలు వారి కుటుబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను ఐటీ అధికారులు గుర్తించారు. కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలను ఐటీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

# విపక్షాల ఐక్యతకు గట్టిగా కృషి

- 23న ప్రతిపక్షాల ఉమ్మడి భేటీ
- కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే ఐక్యతకు చర్యలు
- బీహార్ సిఎం నితీశ్ కుమార్ వెల్లడి



పాట్నా,జూన్17 : సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనడానికి భారతీయ జనతా పార్టీ భయపడు తోందని బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ అన్నారు. నితీశ్ కుమార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 23న ప్రతిపక్షాల సమావేశం జరుగుతుందని చెప్పారు. ప్రతిపక్షాల మధ్య ఐక్యత పెరుగుతుండటంతో బీజేపీకి భయం పట్టుకుందన్నారు. రాహుల్ సమక్షంలో విపక్షాల ఐక్యతపై చర్చించి ఐక్యతకు కృషి చేస్తామని అన్నారు. అదే సమయంలో హిందుస్థాన్ అవామ్ మోర్చా-సెక్యులర్ వ్యవస్థాప కుడు జీతన్ రామ్ మాంఝీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అధికార కూటమి మహాకూటమి పార్టీలపై ఆయన బీజేపీ తరపున గూఢచర్యం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఏఎంఎస్‌ను జేడీయూలో విలీనం చేయడానికి ఇష్టపడటం లేదు కాబట్టి ఆ పార్టీ ఇకపై మహాకూటమిలో భాగంగా ఉండబోదని చెప్పారు. ఏప్రిల్-మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే తనకు నష్టం జరగవచ్చునని బీజేపీ భయపడుతోందన్నారు. అందుకే ముందస్తు ఎన్నికలు రావచ్చునని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహాకూటమి పార్టీలపై మాజీ ముఖ్యమంత్రి మాంఝీ బీజేపీ తరపున గూఢచర్యం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఏఎంఎస్‌ను జేడీయూలో విలీనం చేయడానికి ఇష్టపడటం లేదు కాబట్టి ఆ పార్టీ ఇకపై మహాకూటమిలో భాగంగా ఉండబోదని చెప్పారు. ఈ నెల 23న జరిగే ప్రతిపక్షాల సమావేశంలో పాల్గొనాలని మాంఝీ కోరుకున్నారని, అయితే ఆయన ఈ సమావేశం వివరాలను బీజేపీకి చెప్పేస్తారనే భయం వల్ల ఆయనను ఆహ్వానించలేదన్నారు. మాంఝీ స్పందిస్తూ, మహా కూటమి నుంచి బయటపడటం వల్ల తమకు గొప్ప విముక్తి లభించినట్లయిందన్నారు. తమ పార్టీ త్వరలోనే తదుపరి కార్యాచరణను నిర్ణయి స్తుందన్నారు. మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ ఇటీవలే నితీశ్ మంత్రివర్గం నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే. జేడీయూలో హెచ్ఏఎంఎస్ విలీనమవాలనే ప్రతిపాదన రావడంతో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## వాయుసేన సేవలు అద్భుతం

(మొదటిపేజీ తరువాయి)

సవాళ్లను ఎదుర్కొనేందుకు సరికొత్త సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. సుఖోయ్ జెట్‌లో ప్రయాణం గొప్ప అనుభూతి ఇచ్చిందని మెచ్చుకు న్నారు. ఫైటర్ జెట్ పైలట్లలో మహిళలూ ఎక్కువ మంది ఉండటం సంతోషంగా ఉందన్నారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం పరేడ్ నిర్వహించారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. క్యాడెట్ల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు రివ్యూయింగ్ అధికారికంగా రాష్ట్రపతి వ్యవహరించడం ఇదే తొలిసారి. క్యాడెట్లకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను క్యాడెట్లు గుర్తించుకోవాలన్నారు. నగరంలోని దుండిగల్‌లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. భారతీయ వైమానిక దళం అన్ని శాఖల్లోనూ మహిళా ఆఫీసర్లను రిక్రూట్ చేయడం సంతోషకరమన్నారు. మహిళా ఫైటర్ పైలెట్ల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరగనున్నట్లు ఆమె వెల్లడించారు. ఏప్రిల్‌లో తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్ 30 ఎంకెఐ÷టైర్ జెట్‌లో విహరించినట్లు ఆమె తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆ జెట్‌లో బ్రహ్మపుత్రి, తేజ్‌పూర్ లోయల్లో విహరించానని, హిమాల యాల అద్భుతాలను వీక్షించినట్లు ఆమె తెలిపారు. సముద్ర మట్టానికి రెండు కిలోమీటర్ల ఎత్తులో దాదాపు గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ఎగరడం గొప్ప అనుభూతిని మిగిల్చినట్లు ముర్ము తెలిపారు. భవిష్యత్తు యుద్ధాలను దృష్టిలోపెట్టుకునివైమానికదళంముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు.

## కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్‌వన్ కంపెనీ

(మొదటిపేజీ తరువాయి)

సముదాయం నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారు. దేశాయిపేట వద్ద రూ.12.60 కోట్లతో ప్రభుత్వం నిర్మించిన 200 డబుల్ బెడ్‌రూం ఇండ్లను, వరంగల్‌లో రూ.135 కోట్లతో చేపట్టిన 16 స్మార్టు రోడ్లను కేటీఆర్ ప్రారంభిస్తారు. రూ.75 కోట్లతో వరంగల్ మోడల్ బస్‌స్టేషన్, రూ.313 కోట్లతో ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఆజంజాహీ మిల్స్ గ్రౌండ్‌లో జరుగనున్న బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తారు.

## ఎసిబికి చిక్కిన విసి

(మొదటిపేజీ తరువాయి)

రవీందర్ గుప్తా లంచండ డిమాండ్ చేశారు. దీంతో ఆయన అడిగిన మొత్తాన్ని నిర్వహాకులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గతకొన్ని రోజులుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. వర్సిటీ రిజిస్ట్రార్ నియామకం విషయంలో పాలకమండలితో వీసీకి తలపడిన విషయం తెలిసిందే. అయితే వర్సిటీలో పరిస్థితులు రోజురోజుకూ ప్రతికూలంగా మారుతుండటంతో వీసీ వెనక్కి తగ్గారు. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ యాదగిరిని నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. అయితే తాజాగా వీసీ రవీందర్ గుప్తా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటం గమనార్హం. వీసీ ఏసీబీ అధికారులకు పట్టుబడిన తర్వాత విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీలో సంబురాలు నిర్వహించారు. వీసీ రవీందర్ గుప్తా నివాసంలో సుమారు 8 గంటలపాటు ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీసీ బ్యాంక్ అకౌంట్లు ఇతర పత్రాలను తనిఖీ చేశారు. గత వారమే ఆయనపైన ఆరోపణలు రావడంతో ఏసీబీ టీమ్ నేరుగా యూనివర్శిటీకి వెళ్ళి ఆయన ఛాంబర్‌లో సోదాలు నిర్వహించింది. ఆ తనిఖీల్లో ఏ వివరాలు దొరికాయన్నది గోప్యంగానే ఉంచారు. ఈ క్రమంలో శనివారం ఉదయం హైదరాబాద్ నివాసంలో వీసీ లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. నియామకాల విషయంలో అవతవకలకు పాల్పడ్డారని, నిధుల దుర్వినియోగం కూడా జరిగిందనేది ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. అయితే రవీందర్ గుప్తా ఏసీబీ ట్రాప్‌కు చిక్కడంతో ఆయన హయాంలో వర్శిటీలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలు వెలుగులోకి వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)




చేపట్టారు. క్షతగాత్రులను రాజమండ్రి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల్లో వ్యాన్‌లో ఉన్న ముగ్గురు, కారులో ఉన్న మరొకరు ఉన్నారని పోలీసులు తెలిపారు. శనిదోశ నివారణ కోసం రంపచోడవరానికి చెందిన పదిమంది కొత్తపేట మండలం మందపల్లిలోని ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది చెప్పారు. కారు విశాఖపట్నం నుంచి భీమవరం వెళ్తున్నదన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# హైదరాబాద్‌పై బిజెపి కన్ను

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా చేయాలన్న అంశాన్ని మెల్లగా ప్రజల్లోకి తీసుకు వచ్చే ప్రయత్నాలను బీజేపీ మొదలు పెట్టింది. దీనిని మెల్లగా సెంటిమెంటుగా తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే తెలంగాణకు ఆదాయ వనరు.. హైదరాబాదే. కేంద్ర పాలిత ప్రాంతం అయితే ఢిల్లీలోలా పాలన అంతా కేంద్రం చేతుల్లో ఉంటుంది. అందుకే.. బీఆర్ఎస్ వ్యతిరేకించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇతర పార్టీలు కూడా.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి.. రెండో రాజధానిని చేస్తామంటే అంగీకరించే అవకాశం ఉండదు. కానీ కేంద్రం అనుకుంటే మాత్రం.. దేశం కోసం అన్న వాదనతో పని పూర్తి చేయడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌ను యూటి చేస్తే బిఆర్ఎస్ ఆదాయంపై దెబ్బకొట్టాలన్న దురాలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగినప్పుడు సీఎం కేసీఆర్ సమక్షంలోనే అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్.. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయడం అంబేద్కర్ స్వప్నమన్నారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. కానీ అలాంటి ఆలోచన బీజేపీకి ఉందని తర్వాత పరిణామాలతో వెల్లడవుతూ వస్తోంది. దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా రోజులుగా వస్తున్నదే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రోద్యమ కాలంలోనే ఈ మాట చెప్పారన్న ప్రచారం ఉంది. హైదరాబాద్ ను సెకెండ్ కేపిటల్ చేయాలంటూ థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకం 11వ అధ్యాయంలో అంబేద్కర్ రాశారు. ఈ పుస్తకం 1955లో ప్రచురితమైనప్పుడు జనం అంబేద్కర్ వాదనతో ఏకీభవించారని.. అయినా అది కార్యరూపానికి నోచుకోలేదని చెబుతారు. తర్వాత ఆ అంశం మరుగున పడిపోయింది. ఇటీవలి కాలంలో మారిపోతున్న రాజకీయ ప్రాధాన్యలతో ఉత్తర దక్షిణ తారతమ్యాలను పోగొట్టేందుకు సెకెండ్ కేపిటల్ ఒకటి కావాలన్న అభిప్రాయం చాలా రోజులుగా ఉంది. ఢిల్లీ రాజధానిపై తరచూ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. సమస్యలు లెక్కలేనన్ని ఏర్పడుతున్నాయి. బ్రిటిష్ కాలంలో రాజధానిని కోల్‌కతాకు మార్చిన 1911లో మళ్లీ ఢిల్లీకి వచ్చేసింది. అప్పటి నుంచి ప్రతీ ఏటా ఢిల్లీపై వత్తిడి పెరుగుతూనే ఉంది. అందుకే సెకెండ్ కేపిటల్ కావాలన్న డిమాండ్ పెరుగుతోంది. దక్షిణాదిన సౌతిండియాలో ఒక కేపిటల్ ఏర్పాటు చేయాలన ప్రస్తావన వచ్చినప్పుడు రెండు మూడు నగరాల పేర్లు తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ తో పాటు బెంగళూరు చెన్నై మహానగరాల పేర్లు కూడా వినిపించాయి. అయితే వాతావరణ సమతౌల్యత విషయంలో అందరూ హైదరాబాద్ కే మొగ్గు కనిపించింది. ల్యాండ్ లాక్డ్ ప్రదేశమైన హైదరాబాద్ కు సెక్యూరిటీ రిస్క్ లేదు. ఏ నగరంతో పోల్చుకున్నా భద్రతలో హైదరాబాద్ కు సాటి లేదు. ప్రకాశ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఢిల్లీ మన దేశ సరిహద్దుకు కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉంది.

పాకిస్తాన్ దండయాత్రకు చాలా దగ్గరగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. హస్తినాపురి నగరం రోజురోజుకు కాలుష్య కాసారంగా మారిపోతోంది. చలికాలం వచ్చిందంటే చాలు పొల్యూషన్ తో జనం రోగాల బారిన పడుతున్నారు. కాలుష్యం ప్రజలినప్పుడల్లా కేపిటల్ మార్పుపై చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చి సెకెండ్ కేపిటల్ గా ప్రకటించాలన్న ప్రతిపాదన చాలా రోజులుగా ఉన్నదే. బీజేపీ ఆ దిశగా ఆలోచిస్తే బావుంటుందన్న చర్చ చాలా రోజులుగా జరుగుతోంది. మోదీ అమిత్ షా అనుకుంటే ఆ పని చేయగలరన్న విశ్వాసమూ అందరికీ ఉంది. అయితే హైదరాబాద్ నగరాన్ని దేశానికి రెండో రాజధాని చేసే ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద లేదని మంత్రి జి.కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లో కేసీఆర్ సమక్షంలో ప్రకాష్ అంబేద్కర్ ప్రకటన చేసిన తర్వాత .. మీడియాకు చెప్పారు. కేంద్రం వద్ద లేదు కానీ.. బీజేపీ వద్ద ఉందని.. పెట్టాలనుకుంటే.. ఒక్క రోజులో పెట్టేయగలరన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు ఎత్తివేయాలని డిజిపికి సిఎం కెసిఆర్ ఆదేశం

హైదరాబాద్,జూన్17 : పౌరహక్కుల నేత, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్, ఇతరులపై నమోదైన దేశ ద్రోహం కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వారిపై ఉపాకేసులు ఎత్తివేయాలని డీజీపీ అంజనీ కుమార్‌కు కేసీఆర్ ఆదేశాలు జారీచేశారు.ప్రొఫెసర్ హరగో పాల్‌తోపాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులపై 2022, ఆగస్టు 19న ములుగు జిల్లా , ఆయుధాల చట్టం, భారత శిక్షాస్మృతి లోని 10 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్, ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లున్నాయి. ఈ క్రమంలో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపా ల్‌పై కేసు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. హరగోపాల్ సహా ఇతరుల మీద పెట్టిన యూఏపీఏ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ అంజనీకుమార్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. హరగోపాల్, లేట్ జస్టిస్ సురేష్, జర్నలిస్ పద్మజా షాలపై ఉపా కేసులు ఎత్తి వేయాలని కేసీఆర్ ఆదేశించారు. మొత్తం 152 మందిలో కేవలం ముగ్గురి మీద మాత్రమే కేసు ఎత్తివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మిగితా వారికి సంబంధించి స్పష్టత రావాల్సి ఉంది. కాగా.. ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు నమోదైన విషయం తెలిసిందే. 2022 ఆగస్టులో 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), ఆయుధాల చట్టం, భారత శిక్షాస్మృతిలోని 10 సెక్షన్‌ల కింద కేసులు నమోద య్యాయి. హరగోపాల్‌తో పాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులు ఎఫ్ఐఆర్‌లోనిందితులుగాఉన్నారు. మావోయిస్టు పుస్తకాల్లో హరగోపాల్ పేరు ఉందంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. పీపుల్స్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ అధ్యక్షుడు చంద్రమౌళి బెయిల్ పిటిషన్ సందర్భంగా పోలీసులు ఈ కేసును బయటపెట్టారు. చంద్రమౌళిని రెండు నెలల కింద పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అతడిపై మరిన్ని కేసులు ఉన్నట్లు.. బెయిల్‌పై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తెలియజేశారు.

# నల్లబంగారం...తెల్ల బంగారం రెండూ మనవే

- వరంగల్ పత్తికి అంతర్జాతీయ డిమాండ్
- పరకాలలో టెక్స్‌టైల్ పార్క్‌తో మారనున్న దశ
- ఇక్కడి పరిశ్రమలో 99శాతం స్థానికులకే ఉద్యోగాలు
- వస్త్ర పరిశ్రమకు శంకుస్థాపనలో మంత్రి కెటిఆర్




వరంగల్,జూన్17(ప్రజామంటలు) : నల్లబంగారంతోపాటు తెల్ల బంగారం కూడా మన దగ్గర ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. మన రాష్ట్రంలో పండే పత్తి దేశంలోనే నాణ్యమైనదని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు మన దగ్గర ఉన్నారని తెలిపారు. దేశంలో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు కాకతీయ టెక్స్‌టైల్ పార్కని చెప్పారు. వరంగల్‌కు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. వరంగల్‌లోని శాయంపేటలో ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్ వన్ కంపెనీ వస్త్ర పరిశ్రమకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసే కంపెనీల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కుతాయన్నారు. యంగ్‌వన్ కంపెనీతో వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. దేశంలో వ్యవసాయం, టెక్స్‌టైల్ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువని వెల్లడించారు. వరంగల్ జిల్లాలో నంబర్ వన్ పత్తి పండుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టెక్స్‌టైల్ పార్కు ఉండబోతున్నదని చెప్పారు. జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తెస్తామన్నారు. ఇప్పటికే గణెళిశా కంపెనీ రూ.600 కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. కంపెనీలో వెయ్యి మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. యంగ్ వన్ కంపెనీ మొత్తం 11 పరిశ్రమలు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. దీనిద్వారా వేల ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. ఇక్కడ నిర్మించే పరిశ్రమల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయన్నారు. వరంగల్ జిల్లాలో వచ్చే మూడు కంపెనీల వల్ల 33 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ పరకాలగా మారుతుందని చెప్పారు. వరంగల్‌లో తయారయ్యే దుస్తులు విదేశాలకు ఎగుమతి అవుతాయన్నారు.పీఎం మిత్ర పథకానికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మోడల్‌గా మారిందని కేటీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు కేంద్రానికి మార్గదర్శకం అయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. దేశంలోని మున్సిపల్, పంచాయతీ అవార్డుల్లో 30 శాతం మనవేనని చెప్పారు. 3 శాతం జనాభా ఉన్న రాష్ట్రానికి 33 శాతం అవార్డులు వస్తున్నాయన్నారు.భివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారుతున్నదని చెప్పారు. ఐదేండ్లు మీ కోసం కష్టపడ్డామని, ఇప్పుడు మీరు మాకు అండగా ఉండాలన్నారు. పరకాలలో ధర్మారెడ్డిపై పోటీచేయాలంటే ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, నియోజకవర్గాలు మార్చుకుని మరీ వేరేచోటకు వెళ్లిపోతున్నారని చెప్పారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నాని వెల్లడించారు. నవంబర్, డిసెంబర్?లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని యంగ్ వన్ కంపెనీ చైర్మన్ చాంగ్ జాయ్ బొక్ అన్నారు. వరంగల్‌లో వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. యంగ్ వన్ కంపెనీ లక్ష్యం నెరవేరాలని కోరుకుంటున్నామని తెలిపారు. కొంతమంది మూర్ఖులు టెక్స్‌టైల్ పార్కుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ మెగా టెక్స్‌లై పార్కు ప్రపంచంలోనే నంబర్ వన్ కంపెనీ అవుతుందన్నారు. వరంగల్ ప్రజల రుణం తీర్చుకుంటామని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.

## "నాన్న"

(కవిత)



పిల్లల చిటికెన వేలు
పట్టుకుని లోకాన్ని
చూపిస్తూ కుటుంబంతో
కలిసి అన్నీ తానై
అలుపన్నది లేక
అహర్నిశలు శ్రమిస్తూ....

తన రక్తాన్ని చెమట
చుక్కలుగా ధారపోస్తూ
తను ముళ్ల బాటలో
నడిచిన పిల్లలకి
పూల బాటనందిస్తూ....

తన కలలకు అనుగుణంగా
పిల్లల్ని పెంచుతూ
తొలకరి జల్లు లాంటి
ప్రేమ మదినిండా
నింపుకొని పైపైకి
మేఘంలా గర్జిస్తూ....

సముద్రమంత గంభీరంగా
ఆకాశమంత నిర్మలంగా
విలుప్త అగ్నిపర్వతంలా
గుండె నిబ్బరంతో
సంసార నౌకను
సాఫీగాసాగిస్తూ....

పిల్లల ఆశలకు ఆయువును
ఊహలకు ఊపిరినందిస్తూ
కలల సాకారానికి
ప్రాకారాలను నిర్మిస్తూ....

ఎదుగుతున్న పిల్లల
భవితవ్యానికి దిగులు
దుప్పటి చుట్టుకొని
నిరంతరం తపించిపోతూ....

తనలో తాను కుమిలిపోతూ
తానొక్కడే రెక్కలు
ముక్కలు చేసుకొని
యంత్రభూతాల కోరల్లో
చిక్కి నుజ్జునుజ్జైపోతూ.....

బొగ్గు గనుల్లో బూడిద
కుప్పలా కూలబడి పోతూ
తానేమైపోతున్న పిల్లలు
తనకంటే ఎత్తుకు ఎదగాలని
అచంచలమైన ఆత్మవిశ్వాసంతో
కష్టాలను సైతం
ఇష్టంగా భరిస్తూ
నిరంతరం కష్టాల
కడలిలో సంచరిస్తూ కూడా
పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును
అందించేది నాన్న.

రచన:
బుధారపు లావణ్య, జనగామ

## 2047 నాటికి భారత్ నంబర్ వన్

(మొదటిపేజీ తరువాయి)

సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎఫ్ఎస్టీ చైర్మన్ హోదాలో చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే అన్నీ సాధ్యమేనని చెప్పారు. ఐటీతో ప్రపంచమంతా భారతీయులు విస్తరించారని తెలిపారు. 2047 నాటికి భారత్ నెంబర్‌వన్‌గా అవతరించనున్నదని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు టార్చ్ బేరర్‌గా నిలుస్తారని చంద్రబాబు చెప్పారు.జీఎఫ్ఎస్టీ ముఖ్య ఉద్దేశం ప్రపంచంలోనే భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారడానికి తీసుకురావాల్సిన విధానాలు, టెక్నాలజీపై ఈ సదస్సులో చర్చించారు. పాలసీల రూపకల్పన, రీసెర్చ్, నాలెడ్జ్ షేరింగ్ అంశాలపై జీఎఫ్ఎస్టీ పనిచేస్తోంది. జీఎఫ్ఎస్టీ ఎలాంటి లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తోంది. ఇది మూడేళ్ల కిందట ఏర్పాటైంది. ఆ సంస్థలో ఆర్థిక నిపుణులు, పర్యావరణ వేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన అధికారులు, మీడియా రంగానికి చెందిన ప్రముఖులున్నారు. శనివారం జరిగిన సదస్సుకు జీఎఫ్ఎస్టీ చైర్మన్ హోదాలో చంద్రబాబు హాజరు కావడం విశేషం.

## కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 30న ఖమ్మంలో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది. ఖమ్మం సభలో పొంగులేటి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ లేదా ప్రియాంక గాంధీ హాజరయ్యే అవకాశం ఉంది. పొంగులేటితో పాటు పాయం వేంకటేశ్వర్లు, కోరం కనకయ్య, పిడమర్తి రవి, తెల్లం వెంకట్రావు, బానోత్ విజయాబాయి, కోటా రాంబాబు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కొండూరి సుధాకర్, జారే ఆదినారాయణ, దొడ్డా నగేష్ యాదవ్ హస్తం పార్టీలో చేరనున్నారు. అలాగే మహబూబ్‌నగర్ బహిరంగ సభలో జూపల్లి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనుంది. జూపల్లితో పాటు దామోదర్ రెడ్డి, మేఘారెడ్డి, కుచ్చారెడ్డి, తదితరులు కాంగ్రెస్‌లో చేరనున్నారు.

## లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో కళ్ళజత సేకరణ



జనగామ జూన్ 17 (ప్రజామంటలు): లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో పట్టణంలోని గిర్నిగడ్డ వాసి దేవసాని సుదర్శనం (73) గుండెపోటుతో మరణించగా వారి కుమారులు దేవసాని రామకృష్ణ, దేవస్వామి వేణుగోపాలు, దేవసాని నరేందర్ అంగీకారంతో కళ్ళజతను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ కు పంపించారు. కళ్ళ జాత సేకరణ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఎవరైనా మీ దగ్గరలో చనిపోతే ఎనిమిది గంటల సమయంలో మాకు తెలిపాలని, ఊరికే మట్టి పాలు కాకుండా వారు లేకున్నా వారి కళ్ళు ఇద్దరికీ చూపు వస్తుందని తెలపారు. ఈ సేకరణలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు కూతుటి ఉప్పలయ్య, కృష్ణ జీవన్ బజాజు లయన్ గట్టు శ్రీనివాస్, కైదాపురం రామలింగారెడ్డి, గునిగంటి రామకృష్ణ, దేవసాని రాజేంద్రప్రసాద్, దేవసాని రమేష్, శోభనమైన శివరాజు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టరీతిన మాట్లాడితే సహించేది లేదు



మెట్ పల్లి జూన్ 17 (ప్రజామంటలు): మెట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.... కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పై బీజేపీ నాయకుడు జేఎన్ వెంకట్ ఇష్టరీతిన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు అన్నారు. మెట్ పల్లి పట్టణంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.... సంజయ్ పై జేఎన్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆదరణ లేని వెంకట్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుండి టికెట్ రాదేమేనని భయంతో మూడు నెలల క్రితం వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిలను కలిసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అలాగే ప్రజారాజ్యం పార్టీ లో ఉన్నపుడు ప్రజలకు సేవ చేసిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే దాము చనిపోయినపుడు టికెట్ తనకే వస్తోందని సంబరాలు చేసుకున్న వెంకట్ డాక్టర్ సంజయ్ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అనాధల ను ఆదుకుంటున్నాని ట్రస్ట్ పేరిట అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నవని విమర్శించారు. ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కని నీవు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కుటుంబ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఇకనైనా పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సోమిడి రఘు, నేరెళ్ల సృజన్, వేణు, ప్రకాష్, అక్షయ్, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు వెంటనే చెల్లించాలని

### కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



మెట్ పల్లి జూన్ 17 (ప్రజామంటలు): మెట్ పల్లి చౌరస్తా విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు డబ్బులు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల నుండి కొనుగోలు చేసిన వడ్ల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లి పట్టణంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేయడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రైతుల నుండి వడ్ల ధాన్యం కొనుగోలు చేసి దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమని ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది రైతులు, ఎరువులు విత్తనాలు కొనుగోళ్లకు డబ్బుల్లేక వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు పోయి అధిక వడ్డీకి తెచ్చుకోవడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం వల్ల రైతులు చాలా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే క్వింటాలుకు ఐదు నుంచి పది కిలోలు కటింగ్ చేసిన ప్రభుత్వం ఇప్పుడు డబ్బులు కూడా లేట్ చేయడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వ్యవసాయానికి సబ్సిడీ ఇచ్చి వ్యవసాయని ప్రోత్సహించాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అలాగే రైతుబంధు రైతు ఖాతాలో వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి, కోమిరెడ్డి లింగారెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, క్రాంతి కుమార్, సంతోష్ రెడ్డి, అందే మారుతి, తుమ్మల పెల్లి రాంప్రసాద్, సురేందర్ రెడ్డి జెట్టి లక్ష్మణ్ ముఖి , అక్కపల్లి, నరేష్ చెన్నూరు శివ, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## ఆపదలో ఆదుకొనే "రెయిన్బో యూత్ అసోసియేషన్"



తరిగొప్పుల జూన్ 17 (ప్రజామంటలు): యువకులు గ్రామంలో ముందు వుండి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఆపద లో ఉన్న వారిని ఆదుకోవడానికి యువకులు ఎప్పుడూ ముందంజలో ఉంటున్న రెయిన్బో యూత్ అసోసియేషన్. అక్కరాజుపల్లి గ్రామంలో జొన్నగొని శివమణి ఇటీవల అనారోగ్యంతొ మృతి చెందగా అతని కుటుంబానికి రెయిన్బో యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి సోదర మిత్రుడు చిన్న వయసులో మరణించటం చాలా బాధాకరంగా వుంది అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యూత్ సభ్యులు మృతుడి సోదరి సృజన కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం వంట నూనె అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు భోగం అనూప్, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, కోఆర్టినేటర్ జొన్నగోని రాజు, సభ్యులు తరుణ్, రాజేందర్, అక్తర్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు చేయండి - అధిక ఆదాయం పొందండి

- మొక్క నాటిన 4వ ఏట నుండి 30 ఏండ్ల దాకా నిరంతర ఆదాయం
- సబ్సీడీలు పొందండి - ప్రభుత్వ సాయం అందుకోండి
- మండలంలో 200 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు పూర్తి
- మరో 300 ఎకరాలకు సిద్ధమౌతున్న రైతులు



ఆయిల్ పామ్ సాగు కరపత్రం ఆవిష్కరిస్తున్న అధికారులు, రైతులు

బుగ్గారం జూన్ 17 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేసి అధిక ఆదాయం పొందాలని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారిణి అనూష అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ అధ్యక్షతన బుగ్గారం క్లస్టర్ పరిధిలోని రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారిణి అనూష ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సబ్సీడీపై ఒక్కొక్క మొక్కకు కేవలం రూ.20లకే కావాలిసినన్ని మొక్కలు అందజేస్తారని తెలిపారు. డ్రిప్ పద్దతిలో నీరు అందజేసేందుకు డ్రిప్ పరికరాలు కూడా 80 నుండి 100 శాతం సబ్సీడీ లో ఇస్తారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులందరికీ ప్రభుత్వం ద్వారా మూడేండ్ల పాటు పంట సాగు సాయం నేరుగా బ్యాంక్ ఖాతాలోకి వస్తాయన్నారు. మొక్క నాటిన 4వ ఏట నుండి 30 ఏండ్ల దాకా నిరంతర ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర్ పంటలు కూడా సాగు చేసి రైతులు ఆదాయము పొందవచ్చునని వివరించారు. బుగ్గారం మండల రైతులంతా వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆమె రైతులను కోరారు. రైతులు అడిగిన పలు సందేశాత్మక ప్రశ్నలకు ఆమె సమాధానము చెప్పి అవగాహన కల్పించారు. ఈ సీజన్ లో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మొదటి రైతు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి ద్వారా ఆమె దరఖాస్తు స్వీకరించారు. సదస్సు అనంతరం ఆయిల్ పామ్ సాగు కు సంబంధించిన కరపత్రాన్ని రైతులతో కలిసి వ్యవసాయ అధికారిణి అనూష, విస్తరణాధికారి అక్షయ్ లు ఆవిష్కరించారు. ఈ సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ మాట్లాడుతూ గత పంట కాలంలోనే బుగ్గారం మండలంలో 200 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందన్నారు. ఈసారి మరో 300 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు సిద్ధమౌతున్నారని తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చునని తెలిపారు. ప్రకృతిలో కాలక్రమేణా వస్తున్న మార్పుల వలన రైతులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గత ఏడాదికంటే ఈసారి ముందుగానే వ్యవసాయ పనులు ప్రారంభించి విత్తనాలు నాటాలని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన పలు ముఖ్యమైన సూచనలు రైతులకు ఆయన అందజేశారు. పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి, అధిక ఆదాయం పొందాలని ఆయన కోరారు.



సాగుపై అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ ఇంచార్జ్ అధికారిణి అనూష



రైతు నుండి ఆయిల్ పామ్ సాగుకై దరఖాస్తు స్వీకరిస్తున్న అనూష

### అపోహాలు వద్దు - ఆయిల్ పామ్ సాగే ముద్దు

### రైతు కొమ్మునేని తిరుపతి

రైతులకు ఎలాంటి ఆపోహాలు వద్దు మనకు ఆయిల్ పామ్ సాగు ఎంతో ముద్దు అని 11 ఎకరాలలో సాగు చేసిన రైతు కొమ్మునేని తిరుపతి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగులో తన అనుభవాన్ని ఈ సదస్సులో రైతులకు వివరించారు. గత ఫిబ్రవరిలో తన 11 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేశానని, పంట ఎదుగుదల చాలా బాగుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఎకరానికి రూ. 4,200 చొప్పున పంట సాయం కింద ప్రోత్సాహం కూడా అందిందన్నారు. గోపులాపూర్ లో మూడెకరాలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతు తుమ్మల రాజేష్ తన అనుభవాన్ని ఈసదస్సులో రైతులకు వివరించారు.

ఈ సదస్సులో ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్, రైతు నాయకులు మసర్తి రాజిరెడ్డి, పొలంపెల్లి మల్లేశం, చుక్క గంగారెడ్డి, దసర్తి పూర్ణచందర్, సుంకమ్ ప్రశాంత్, గంజి జగన్, కొమ్మునేని తిరుపతి, తుమ్మల రాజేష్, మసర్తి రాజన్న, కొల్లూరి గంగారెడ్డి, దసర్తి రవి, బొద్దుల నరహరి, బుక ప్రవీణ్, కళ్లెం నాగేష్, కొడిమ్యాల తిరుపతి, గుర్రాల గంగారాం, పరుమాల కొమురయ్య, కేతి రాజమల్లయ్య, మసర్తి నర్సయ్య, కప్పల రాజేందర్, బోనగిరి తిరుపతి, రంగు పోచన్న, జక్కుల బక్కన్న, చింతపండు నరేష్, సాన లచ్చన్న తదితరులు హాజరయ్యారు.

# సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులు



మెట్ పల్లి జూన్ 17 (ప్రజామంటలు): మెట్ పల్లి సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మెట్ పల్లిలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డీవిజన్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా ముద్రించిన పోస్టర్లను, పిలుపు మాసపత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సీనియర్ సిటీజన్స్ కు విశిష్ట సేవలు అందించిన జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, మెట్ పల్లి డీవిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దిన్ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో వయో వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పట్టించుకోకుండా ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పకడ్బందీ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇటీవల సీనియర్ సిటిజన్స్ కు భరోసా కల్పించేందుకు సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011లో ముఖ్యమంత్రి చొరవతో పలు కీలక సవరణలు ప్రభుత్వం చేసిందన్నారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో కోటి రూపాయల నిధులతో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వయోధికులకు అత్యధిక ఆసరా పెన్షన్లు అందించిన ఘనత మెట్ పల్లి ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు. వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో జగిత్యాల జిల్లా నెంబర్ వన్ గా నిలిచిందని, అందుకు కారకులైన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్ లను తమ సంఘం తరపున అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకుబ్, కోశాధికారి వి.ప్రకాశ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, సైఫోద్దిన్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉత్సవంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా



రాయికల్ జూన్ 17 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో గిరిజన ఉత్సవంలో భాగంగా రాయికల్ మండల మంగ్యా నాయక్ తాండా, అలియా నాయక్ తండా లలో గిరిజన ఉత్సవాలలో పాల్గొని, శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, అలియా నాయక్ తండాలో 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంద మకరందు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పిటిసి అశ్విని జదవ్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, సర్పంచులు నందు నాయక్, బంగారమ్మ, ఎంపీటీసీ స్వప్న, ఉప సర్పంచ్ లు సంతోష్, గంగాధర్, గ్రామ శాఖ రమేష్, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎంపిడిఓ సంతోష్, సర్పంచులు, ఎంపీటీసీ లు, వార్డు మెంబర్ లు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో 'యువిక' జాతీయ స్థాయి లో పాల్గొన్న జడ్పి పిఎస్ఎస్ సింగరాజుపల్లి విద్యార్థిని బి. వైష్ణవి



జనగామ జూన్ 17 (ప్రజామంటలు): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని బేతి వైష్ణవి జాతీయ స్థాయిలో ఇస్రో నిర్వహించిన 'యువిక' యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ (యువ వైజ్ఞానిక్ కార్యక్రమ్) లో పాల్గొన్నారు. మే 15 వ తేదీ నుండి 26 వరకు పన్నెండు రోజుల పాటు హైదరాబాద్ బాల నగర్ వద్ద గల ఎన్ ఆర్ ఎస్ సి (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) లో శిక్షణ పొందారు. దేశ వ్యాప్తంగా మొత్తం ఏడు సెంటర్ లలో మూడు వందల యాభై మంది విద్యార్థులు ఈ శిక్షణ పొందగా హైదరాబాద్ సెంటర్ లో శిక్షణ పొందిన ముప్పై తొమ్మిది మందిలో వైష్ణవి ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ఏకైక విద్యార్థిని వైష్ణవి. ఈ శిక్షణలో భాగంగా అధికారిక రాకెట్ లు 'ధృవ', 'స్కై రూట్' లను తమకు చూపారని, బిర్లా సైన్స్ సెంటర్, రామోజీ ఫిల్మ్ సిటీ, షాద్ నగర్, చార్మినార్ వంటి ప్రాంతాలను చూపించారని వైష్ణవి తెలిపింది. ఇంటర్నల్ గా నిర్వహించిన పోటీ 'మూన్ ఫీచర్స్ ఫైండింగ్స్ ఫ్రం చంద్రయాన్' లో ద్వితీయ బహుమతి సాధించింది. వైష్ణవి గత డిసెంబర్ లో "రిలేషన్ బిట్వీన్ ఒబెసిటీ అండ్ జంక్ ఫుడ్" అనే ప్రాజెక్ట్ చేసి నేషనల్ సైన్స్ కాంగ్రెస్ లో జిల్లాస్థాయిలో ఎంపికై రాష్ట్ర స్థాయి లో పాల్గొన్నది. ఇస్రో యువిక కార్యక్రమానికి దరఖాస్తు చేసినపుడు సైన్స్ కాంగ్రెస్ లో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న వివరాలు పొందుపరచడం వలన లభించిన పాయింట్లు యువక లో వైష్ణవికి స్థానం దొరికేందుకు దోహదపడ్డాయి. ఈ సందర్భంగా వైష్ణవి ని సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ లో తనకు గైడ్ టీచర్ గా ఉన్న బయో టీచర్ జి. నిరంజనిని, ఇస్రో అప్లికేషన్ చేయుటకు సహకరించిన తరగతి ఉపాధ్యాయిని ఎం. ప్రవీణను, వైష్ణవి అకడమిక్ నాలెడ్జ్ కు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందమును ప్రధానోపాధ్యాయిని జి. కళావతి అభినందించారు. విద్యా దినోత్సవం సందర్భంగా వైష్ణవి తల్లిదండ్రులు విష్ణు, స్వప్న లను పాఠశాలలో సత్కరిస్తామన్నారు. జడ్పి పిఎస్ఎస్ సింగరాజుపల్లి పాఠశాల నుండి వైష్ణవి ఇంత మంచి అవకాశం పొందినందుకు గ్రామ సర్పంచ్ తదితరులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాలు, విద్యార్థినీ విద్యార్థులు, ఎస్ఎంసి బృందం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

## అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు



మెట్పల్లిజూన్17 (ప్రజామంటలు): మెట్పల్లి లో ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు శనివారం జె.కె.ఎ.ఐ. షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల ప్రధాన శిక్షకులు వంశినాయుడు మాస్టర్ అధ్వర్యంలో అంతర్జాతీయ ప్రపంచ కరాటే దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. మెట్ పల్లి కేంద్రంలో 50 మంది కరాటే విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంలో వేడుక నిర్వహించి విద్యార్థులకు కేకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన శిక్షకులు మాట్లాడుతూ కరాటే గురించి వివరిస్తూ ప్రపంచ స్థాయి లో కరాటే విద్య ప్రాచుర్యం పొంది, ప్రఖ్యాతి గాంచిన కళ గా అభివృద్ధి చెందిందని కొనియాడారు. జిల్లా ప్రధాన శిక్షకులు మా స్టర్ ప్రవీణ్ కుమార్, మెట్ పల్లి మండల ప్రధాన శిక్షకులు వంశినాయుడు, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు శివ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక

- జగిత్యాల జిల్లాలో గల ప్రముఖ దేవాలయాలకు సంబంధించి
- పలు సమస్యలను కలెక్టర్‌కు నివేదించిన
- జగిత్యాల 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ







జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లాలో రెండు ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. అందులో 1. ధర్మపురి. 2. కొండగట్టు.

మొదట ధర్మపురిని చూసినట్లయితే "దక్షిణ వాహిని" గా గోదావరి నది ప్రవహిస్తుంది. ఈ గోదావరి లో స్నానం ఆచరించటానికి వేర్వేరు రాష్ట్రాల ప్రజలు పుణ్యస్నాన మాచరించడానికి వచ్చినప్పుడు అక్కడ గోదావరి నదిలో డ్రైనేజీ వాటర్ కలిసి కలుషతనువుతుంది. మరియు అక్కడికి వచ్చిన భక్తులు కొంత మంది పూజలు చేసుకొని వచ్చి బట్టలు నది తీరాన వదిలివెళ్ళటం జరుగుతుంది. ఈ బట్టలను తొలగించక పోవడంతో ఆ బట్టలు కూడ నదిలో ఉండి పోయి గోదావరి నీరు కలుషితమవుతుంది. కావున వెనువెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి డ్రైనేజీ నీరు కలువకుండా వాటిని దారి మళ్ళించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియ అక్కడ ఒక లేబర్ ను పెట్టి వదిలి వెళ్ళిన బట్టలు నదిలోకి వెళ్ళకుండా వారానికి ఒక్కసారి అయిన తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని మనవి, గోదావరి నదికి స్నానమాచరించడానికి వచ్చిన మహిళలకు ప్రదాన సమస్య బట్టలు మార్చుకోవడం. ఇక్కడ నది తీరాన బట్టలు మార్చుకోవడానికి మహిళలకు ఎటువంటి వసతులు లేవు. గతంలో పుష్కలరాల సమయంలో వేసిన బాక్సులు ఎక్కడో పనికిరాని చోట వేసినారు. వాటి మద్యలో పార్టీషన్ లేకపోవడం, గడియలు లేక పోవడం. అక్కడ మలవిసర్జన చేయడం, ఆ బాక్స్ లోపల బురద తో అపరిశుభ్రంగా, పందులు కుక్కలకు ఆవాసంగా మారినాయి. కావున, ఎక్కడి నుండో ఇతర రాష్ట్రాల నుండి పుణ్య స్నానానికి వచ్చే భక్తులకు ఈ చిన్న మౌళిక వసతి కల్పించాలని సమస్య పరిష్కారానికి వెను వెంటనే చర్యలు తీసుకోవాలి.

2. కొండగట్టు:- హనుమాన్ జయంతికి మాల వేసుకొని వచ్చిన భక్తులు మాల విరమణ తరువాత కొన్ని వస్త్రాలను చెట్లకు కట్టడం, చెట్టుకింద వదిలేయడం లాంటివి చేయడం జరుగుతుంది. హనుమాన్ జయంతి అయిపోయి ఇన్ని రోజులైన దారికి ఇరువైపులు, కరీంనగర్ రోడ్డులో, జెఎన్టియు కాలేజ్ నుండి వెళ్ళే రోడ్డులో, మెట్ల మార్గంలో ఇరు వైపుల బట్టలు వదిలి వెళ్ళినవి ఇప్పటికి కూడ అలాగే ఉండటం వల్ల అక్కడ వాతావరణం కలుషితమై ఎబ్బెట్టుగా చూసే ప్రజలు ఒక్కొక్కరు ఒక్కో రకంగా మాట్లాడుకునే విధంగా ఉంది. కావున, పుణ్యక్షేత్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. కావున అక్కడ ఉండే అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఆ దేవాలయాలలో ఇబ్బందికర పరిస్థితులను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి.

# ప్రజల్లో నివురుగప్పిన ఆందోళన !

ప్రధాని మోడీ తొమ్మిదేళ్లుగా దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఊరట కలిగించేలా లేవు. అంతేగాకుండా వివాదాస్పద నిర్ణయాలతో ప్రజల్లో లేని ఆందోళన కలిగిస్తున్నారు. అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు ఏనాడు చేయలేదు. ప్రభుత్వరంగ సంస్థలను అనుయాయులకు తెగనమ్మడంతో ఉన్న ఉపాధి,ఉద్యోగావకాశాలు పోయాయి. అయినా కళ్లు తెరవని మోడీ తను అనుకున్న రీతిలోనే ముందుకు సాగుతున్నారు. దేశ ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాలపై ఏనాడూ చర్చించకుండా తొమ్మిదేళ్ల పాలనపై ప్రకటనలతో సొంత డబ్బా కొట్టుకుంటున్నారు. కేంద్రమంత్రులు రాష్ట్రాలు తిరుగుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి అంటూ ఘనత చాటుకుంటున్నారు. దీనికి ఎక్కడా ప్రజా స్పందన కానరావడం లేదు. అమిత్ షా లాంటి వారు వచ్చిపోతున్నా..ప్రజల్లో స్పందన కానరావడం లేదు. అయినా ప్రజల్లో ఉన్న నైరాశ్యాన్ని గుర్తించి పార్టీలో, ప్రభుత్వంలో చర్చించడం లేదు. జిఎస్టీతో భారీగా వసూళ్లు దండుకుంటున్నారు. గ్యాస్, పెట్రో ధరలతో దోచుకుంటున్నాయి. అయినా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో శ్రద్ద చూపడం లేదు. సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా గతేడాది ఆందోళనలు కొనసాగాయి. అయినా పట్టించుకోలేదు. పలు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళనలు జరుగుతున్నా..నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఖాళీల భర్తీకి కంటి తుడుపుగా రాబోయే పద్దెనిమిది మాసాల్లో 10 లక్షల ఉద్యోగాలు భర్తీచేయబోతున్నట్టు ప్రధానమంత్రి కార్యాలయం గతేడాది ప్రకిటించినా..ఎలాంటి నియామకాలు చేశారో తెలియదు. ప్రభుత్వరంగంలో ఉన్న వివిధ ఖాళీల గురించి మోడీని విపక్షాలు అడపాదడపా ప్రశ్నిస్తున్నా పెద్దగా స్పందిలేదు. నిరుద్యోగ సమస్యపై ఎక్కడా చర్చించడం లేదు. జాబ్ కాలెండర్ ప్రకటించాలని, ఎన్నికలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అది ఏటా విధిగా అమలవుతూ ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీచేస్తూ పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.అందుకే నిరుద్యో సమస్యపై విపక్షాలు అదేపనిగా విమర్శలు చేస్తున్నాయి. తొమ్మిదేళ్ళ క్రితం మోడీ తన ఎన్నికల ప్రచారంలో ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ఇంకా యువతను,దేశప్రజలను మభ్యపెట్టడం కుదరదని బిజెపి శ్రేణులు గుర్తిస్తే మంచిది. దేశంలో నిరుద్యోగం ఏడుశాతానికి దగ్గరగా ఉంటూ, లక్షలాదిమంది మహిళలు ఉపాధికి దూరమైపోతున్న స్థితి నేడు దేశంలో ఉంది. గత ఏడాదితో పోల్చితే నిరుద్యోగం రెట్టింపయింది. కరోనాతో ఉపాధి, ఉద్యోగ రంగాలు దెబ్బతిన్నాయి. కార్పోరేట్ల ఆదాయం మాత్రం రెట్టింపయ్యింది. రోడ్డున పడ్డ వారి కోసం ఆలోచన చేయడం లో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ఏటా కోటిన్నరమంది శ్రమచేయగల వయసులోకి అడుగిడుతుంటే, యాభైలక్షల మంది శ్రామికులుగా మారుతున్నారు. ఆర్థికవ్యవస్థ మొత్తంగా కార్పొరేట్లకు అనుకూలం గా మారిపోవడంతో, చట్టాలు వారి చుట్టాలుగా తయారవుతూండటంతో శ్రమకు తగిన ఫలితం దక్కని ఉద్యోగాలే ఇప్పుడు ఎక్కువైనాయి. కార్పొరేట్ల నుంచి స్టార్టప్పుల వరకూ ఒకచేత్తో ఇచ్చినట్టే ఇచ్చి, మరో చేత్తో లాక్కుంటున్నాయి. పెద్దనోట్ల రద్దు నిర్ణయం పేదల ఉపాధిని పెద్దగా దెబ్బతీసింది. ఇది చాలదన్నట్లు ఇటీవల ఉన్న 2వేల నోట్లను రద్దు చేశారు. నగదులావాదేవీలను తగ్గించడం, నల్ల డబ్బును, ఉగ్ర డబ్బును నిరోధించడం వంటి మాటలు చెప్పి తీసుకున్న ఈ నిర్ణయం అంతిమంగా ఏ ఫలితమూ ఇవ్వలేదని అనతి కాలంలోనే తేలిపోయింది. కనీసం 20లక్షల మంది ఉపాధికోల్పోయారని, అసంఘటితరంగం చావుదెబ్బ తిన్నదని ఆర్థిక నిపుణులు తేల్చేశారు. ఆ తరువాత కోట్ల ఉద్యోగాల లెక్కలు పక్కకు పోయి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ఐదేళ్ళలో 60లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించారు. కరోనా మిగల్చిన విషాదాలు, విధ్వంసాలతో పాటు మనం చేజేతులా చేసిన పాపాలను సరిదిద్దుకోవాలంటే, ఉద్యోగ ఉపాధి కల్పనలు వాస్తవాల ప్రాతిపదికన జరగాలి. ఒకపక్కన ఉక్రెయిన్ యుద్ధం, మరోపక్కన మహమ్మారి, అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలు సామాన్యుడిని కుదిపేస్తు న్నాయి. రిజర్వుబ్యాంకు క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా, నిపుణుల సూచనలతో, ఎన్నికల ప్రయోజనా లతో నిమిత్తం లేకుండా ప్రణాళికాబద్ధంగా ఉద్యోగ ఉపాధి కల్పన జరిగిపోవాలి. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక అలా జరగడం లేదు. ప్రచారార్భాటాలే తప్ప ఎక్కడా ప్రయోజనాలు కానరావడం లేదు. దేశంలో పరిస్థితులను చర్చించేందుకు మోడీ ఎప్పుడూ సిద్దంగా లేరు. పార్లమెంటులో సైతం ప్రజల సమస్యలు కావచ్చు, సాగు చట్టాలు కావచ్చు చర్చించడానికి సిద్దంగా లేరని తేలిపోయింది. మోడీ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలకు ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మోడీ తొమ్మిదేళ్ల పాలనపై డబ్బా కొట్టుకుంటున్నారు. దేశంలో ఆహారధాన్యాలు ఉత్పత్తి పెరుగుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అలాగే సామాన్యులకు అందుబాటులో తిండిగింజలు దక్కడం లేదు. దీనికి లోపం ఎక్కడో గుర్తించడం లేదు. నిత్యం వాడే మందుల ధరలు విపరీతంగగా పెరిగాయి. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ పెరిగింది. టెస్టుల పేరుతో ప్రజల జేబులు గుల్ల చేసి వారిని నడిబజారులో పడేలా చేస్తున్నారు. ఇవేవీ ప్రభుత్వాలు తమ పరిధిలో లేవన్న చందంగా మిన్నకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను నిర్వీర్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంసథల దోపిడీ పెరిగింది. మోడీ అనుసరిస్తున్న విధానాలనే ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు కూడా అనుసరిస్తున్నాయి. ఈ విషయాలపై ప్రజలు చర్చించాలి. దోపిడీ ప్రభుత్వాలను సాగనంపి తమకు మేలు చేసే ప్రభుత్వాలను ఎన్నుకుంటేతప్ప దేశం బాగుపడదు. ప్రజలకు ఊరట దక్కదు.

# తండ్రి సంతానానికి మార్గదర్శకుడుగా ఉండాలి

**అంతర్జాతీయ పిత్ృ దినోత్సవం సందర్భంగా**

ప్రతిసంవత్సరం జూన్ నెలలోని మూడవ ఆదివారం నాడు అంతర్జాతీయ పిత్ృ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ప్రపంచ వ్యాప్తంగా 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నాయి. అమెరికాకు చెందిన "సోనోరా స్మార్ట్ డాడ్" అనే మహిళ ఆలోచనకు సాకారంగా 1910లో మొదటిసారి "ఫాదర్స్ డే" ను గుర్తించి జరుపు కున్నారు. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల "వందన దినోత్సవము"నకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశాలు 1972 నుంచి ప్రతి సంవత్సరం జూన్ లో వచ్చే మూడో ఆదివారాన్ని పిత్ృ వందన దినోత్సవముగా ప్రకటించుకొని జరుపు కుంటున్నాయి. పిత్ృదినోత్సవ సందర్భంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బాధ్యతాయుతులైన తండ్రులందరికి శుభాకాంక్షలు తెలుపు కోవడం ఒక సాంప్రదాయంగా మారింది.



ఎండకు నీడలా.. వానకు గొడుగులా.. ఆకలికి అన్నంలా.. దాహానికి చెలిమలా.. చేనుకు కంచెలా.. ఇలా ఎన్ని విధాలుగా పోల్చినా నాన్న విలువ పెరుగుతుందే తప్ప కొలతలకు అందేది కాదు. అయితే ఇక్కడ ఉదహరించిన బాధ్యతాయుతులైన మంచి తండ్రులు. అంటే ఎవరు? వారెలా ఉంటారు? లేదా ఏమి చేస్తే మంచి తండ్రులవుతారో తెలుసుకోడానికి ఇదొక మంచి సందర్భం. అలా తెలుసుకునే ముందు అసలు బిడ్డ యొక్క పరిణామ క్రమపు ఆంత్రోపాలజీ ని గమనించడం విధాయకం. భూమి మీద పుట్టే ప్రాణి కోటిలో ఒక్క మానవ జాతిలోనే పుట్టిన బిడ్డకు కొన్ని సంవత్సరాల దాకా సంరక్షణ అవసరమవుతుంది. బిడ్డ పుట్టిన క్షణం నుంచి తొమ్మిది నెలల వయసు వచ్చేవరకు తల్లి ఒడిలోనే ఉండడం లేదా తల్లిని మాత్రమే గుర్తు పట్టడం జరుగుతుంది. ఆ సమయంలోనే బిడ్డను ఆడించడానికి, లాలించడానికి తల్లి వాడే పదాలు మాతృభాషగా పరిణామం చెందాయని పాలజిస్టులు చెపుతారు. అలా (భాషను) పదాలను ఉపయోగిస్తూ ఆదిమానవులు గుహలలో నివసించే కాలంలో, బిడ్డను తండ్రికి లేదా తండ్రిని బిడ్డకు పరిచయం చేసేది తల్లి. బిడ్డకు పరిసరాలను గుర్తించే వయసు వచ్చిన నాటినుండి, స్వతంత్రంగా జీవించే వయసు (ఆహారాన్ని సంపాదించుకునే వయసు) వచ్చేదాకా, ఆ తండ్రి బిడ్డకు సంరక్షకుడిగా, ఆహార సంపాదనకు అవసరమైన వేట నేర్పే గురువుగా ఉండేవాడు. మనిషి ఆటవిక దశనుంచి బుద్ధి జీవుడిగా మారిన క్రమంలో, బిడ్డ జీవితంలో ఒక్క తండ్రే కాక మరికొంత మంది ఆవశ్యకత ఏర్పడింది. చాణుక్యుడు ఉటంకించిన దానిని బట్టి ఎవరెవరిని తండ్రిగా గౌరవించాలో ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"అన్న భయత, యస్య కన్యా వివాహిత జనిత చౌపనేత చ, పంచైతే పితరఃస్మృతః"

**1. అన్నదాత : ఆకలేసినపుడు అన్నం పెట్టి ప్రాణం నిలబెట్టిన వారు తండ్రిగా గౌరవింపదగిన వారు.**

**2. భయత్రాత : జీవితపు ప్రయాణంలో ఎదురయ్యే ధన, మాన, ప్రాణ హాని సమయంలో కాపాడినవారు తండ్రిగా గౌరవింప దగినవారు.**

**3. కన్యాదాత : ఒక వ్యక్తి (మగవాడు) తండ్రిగా మారగలిగే భాగ్యాన్ని కలిగించగలిగే కన్యను భార్యగా ఇచ్చిన వ్యక్తీ (మామగారు) తండ్రిగా గౌరవింప దగినవారు.**

**4. జనిత : జన్మనిచ్చిన/ ఉద్యోగమిచ్చిన/బ్రతుకు తెరువు నేర్పిన వారు తండ్రిగా గౌరవింప దగినవారు.**

**5. ఉపనేత : మంత్రోపదేశము చేసిన వారు/విద్యా బుద్దులు నేర్పినవారు తండ్రిగా గౌరవింప దగినవారు.**

పై వాటిలో ఒక్క కన్యాదానము తప్ప మిగిలిన అన్ని భాద్యతలను ఒకే వ్యక్తి ఏకకాలంలో నిర్వర్తించ గలిగితే వారే ఉత్తమ తండ్రులు. పిల్లలు శైశవ దశ నుంచి కౌమారము దాకా వినడం చదవడం ద్వారా కాక, అనుకరణ ద్వారా ఎక్కువ విషయాలు గ్రహిస్తారు అని, కౌమారము నుంచి యుక్త వయసు దాకా తాము ఇష్టపడే వారిని అనుసరిస్తారని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ మానసిక శాస్త్రవేత్తలు అంగీకరించే విషయం. ఒకతరం నుంచి మరోతరం తాను పుట్టి పెరుగుతున్న కుటుంబం నుంచి అనుకరించేదే "జీన్స్" అని అనుకోవచ్చు. కుటుంబ పెద్దగా ఒక తండ్రి భాధ్యతాయుతమైన నడవడిక తరువాతి తరానికి అలవాటు అవుతుంది అన్నది విశదమవుతోంది. కాలక్రమేణా మనిషి బుద్ధి జీవుడు అవుతున్నకొద్దీ బిడ్డకు జీవన విధానాన్ని నేర్పడంలోను, జ్ఞాన సముపార్జనలోను, బాధ్యతాయుతులైన పౌరులుగా మెలగడంలోనూ ఆ తండ్రి బిడ్డకు మార్గదర్శిగా ఉండడం మొదలయింది. తప్పటడుగులు వేస్తూ నడక నేర్చుకునే దశలో ఉన్న బిడ్డకు "సంరక్షకుడి"గా, విద్యార్జన అన్నది కష్టంగా కాక ఇష్టంగా మార్చే క్రమంలో "గురువు"గా, తప్పు చేసినపుడు దండించే దశలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటూ మంచిని ప్రభోదించి తప్పు చెయ్యడం వల్ల వచ్చే చెడు పరిణామాలను మాత్రమే తెలియజేసి సన్మార్గంలో నడిపించే దశలో "ప్రవచనకర్త"గా, యుక్తవయసులో జీవనోపాధికి అవసరమయ్యే విజ్ఞానాన్ని విపులీకరించే దశలో సమకాలీన "మిత్రుడి"గా, నడి వయసులో వచ్చే ఇబ్బందులను చాకచక్యంగా ఎదుర్కోవడంలో సలహానివ్వగలిగే "చతురుని"గా ఉంటూ ఒక మనిషి జీవన క్రమంలో తండ్రి పాత్ర అత్యంత కీలకం. అనగా తండ్రి తన సమయాన్ని పిల్లలకోసం వెచ్చించడం అన్నది ఖచ్చితంగా అవసరం. అందుకే ప్రపంచంలో ఏ గొప్ప వ్యక్తి చరిత్ర చూసినా, ఆ వ్యక్తి యొక్క తండ్రి తన సమయాన్ని పిల్లలతో గడుపుతూ వారిని, విజయం వైపు నడిపించడం చూస్తాం. అందు వల్లనే అపర కుబేరులైనా, వారి వారసుల తండ్రులు ధనార్జనలో పడి, పిల్లలకోసం సమయాన్ని కేటాయించలేని తండ్రుల సంతానం, అందువల్లే కొంత శృతి తప్పిపోవడాన్ని ఈ మధ్య గమనిస్తున్నాం. బిడ్డలచే కీర్తించబడాలంటే ఆ తండ్రికి సహనము, సమయస్ఫూర్తి, సంయమనము మెండుగా ఉండాలి. అంతే కాక బిడ్డల కోసం ఖచ్చితంగా సమయాన్ని కేటాయించగలగాలి. తన ఇంటిలో బిడ్డల ఎదుగుదలకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచగలగాలి. తాను సమకుర్చలేని వాటిని గురించి ఏంతో సంయమనంతో బిడ్డలకు విశదికరించ గలగాలి. ఇవన్నీ అనుకున్నంత సులభంగా అలవడవు. కాబట్టే ప్రపంచంలో కొంతమందే మంచి తండ్రులు కాగలుగుతారు. మిగిలినవారు తండ్రులుగా మాత్రమే మిగిలిపోతారు.



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు.. -ఎడిటర్

# "తండ్రి కోరిక"



"ఒరేయ్ మీరు రోజు ఫోన్లు చేయడం , వీడియో కాల్ లో మాట్లాడటం కాదు. మీరు ప్రత్యక్షంగా కండ్ల ముందుంటే మాకు ఎలాంటి రోగాలురావు. ముసలితనంలో కొడుకులు , కోడళ్ళు మనవళ్లు మనవరాళ్ళతో గడపాలని ఏ తల్లిదండ్రులైన కోరుకుంటారు కదరా! మాకు ఇంతకన్నా ఎక్కువ ఏం కావాలి రా అంటూ" సీతారామయ్య గారు అమెరికా నుండి కొడుకులతో వీడియో కాల్ లో మాట్లాడుతున్న టువంటి మాటలు. మాకు రావడానికి వీలు కావట్లేదు నాన్న వీలైతే వస్తాం కదా మీతో ప్రతిరోజు ఎవరో ఒకరు మాట్లాడుతున్న కదా అంటూ చెప్పారు. ఇది కాదురా నేను కోరుకున్నది ఈ సారి మీరందరూ తప్పనిసరిగా దసరా పండగ రావాల్సిందే మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి అంటూ ఫోన్ పెట్టేసాడు సీతారామయ్య గారు. సీతారామయ్య గారు నిజాయితీగల మనిషి.పౌరుషానికి ప్రతీక . ఇరుగు పొరుగు వారికి తనకు తోచిన విధంగా సహాయం చేస్తూ ఉంటాడు .ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పనిచేసి పది సంవత్సరాల క్రితమే రిటైర్మెంట్ అయ్యాడు. ఉద్యోగ రీత్యా కొడుకులు అమెరికా వెళ్లిపోయారు. ఇప్పుడు పెద్ద ఇంట్లో కేవలం తను తన భార్య మాత్రమే ఉంటున్నారు. ఈసారి మాత్రం ముగ్గురు కొడుకులను దసరా పండక్కిఇంటికి రప్పించాడు. తండ్రి మాట కాదనలేక ముగ్గురు కొడుకులు సతీ సమేతంగా ఊరికి వచ్చారు. మనవళ్ళు, మనవరాళ్లు, కొడు కులు కోడళ్ళతో వృద్ద దంపతులిద్దరూ హాయిగా కాలక్షేపం చేశారు. ఈ సంతోషం శాశ్వతంగా ఉండాలని భావించారు.

ఒకరోజు కొడుకులు కోడండ్లతో తాను వారికి చెప్తానన్నా ముఖ్య విషయాన్ని మన సులో మాట చెప్పేశాడు. మాకు వయసు మీద పడింది. ఎక్కువ కాలం బ్రతకలేము. అయిదు, పది సంవత్సరాలు మాత్రమే బ్రతుకవచ్చు.అప్పటివరకు అయినా మేం సంతోషంగా గడపాలనుకుంటున్నాం. అందుకే మా దగ్గర ముగ్గురు కొడుకులు ఒక్క సారి కాకుండా, నాలుగు నెలలకు ఒక్కొక్కరు చొప్పున సతీ సమేతంగా మా దగ్గర ఉండండి. ఇలా చేస్తే మీకు మాకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. ఇలా చేయడం ద్వారా మీకు ఇబ్బంది ఉంటే సరేనన్నాడు సీతారామయ్య గారు. ఒకరోజు రాత్రి అందరూ భోజనాలు చేశాక ముగ్గురు కొడుకులు తమ తల్లిదండ్రులతో మేము నాలుగు నెలలకు ఒక్కరు చొప్పున మీతో గడపడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీ సంతోషమే మా సంతోషమని మీరు లేకపోతే మేము లేమని ,మేము ఇక్కడ ఉండడం ద్వారా ఒప్పుకున్నా కొడుకులు కోడండ్లను మనస్పూర్తిగా పెద్ద మనసుతో ఆశీర్వదించాడు.

**నీతి:** వృద్ధాప్యంలో తల్లిదండ్రుల కోరిక తీర్చాల్సిన బాధ్యత కొడుకులదే.

**యాడవరం చంద్రకాంత్ గౌడ్**
**సిద్దిపేట, 9441762105**

# రాజస్థాన్ వైపు బిపర్ జాయ్ తుపాన్

**భారీ వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ**

న్యూఢిల్లీ,జూన్16 : అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జాయ్ తుపాను గురువారం అర్ధరాత్రి తర్వాత గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో తీరం దాటింది. తీరం దాటిన సమయంలో ఈ తుపాను గుజరాత్ లో అల్లకల్లోలం సృష్టించింది. ప్రస్తుతం ఈ తుపాను బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది.సౌరాష్ట్ర-కచ్ మీదుగా మధ్యాహ్నం సమయంలో క్రమంగా బలహీనపడినట్లు తెలిపింది. ప్రస్తుతం దక్షిణ రాజస్థాన్వైపు కదులుతున్న తుపాను.. సాయంత్రానికి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో రాజస్థాన్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జూన్ 16, 17 తేదీల్లో రాజస్థాన్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రాజస్థాన్ లోని బార్మర్, జాలోర్, జైసల్మేర్, జోధ్ పూర్, పాలి తదితర ప్రాంతాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.తుపాను కారణంగా శుక్ర, శనివారాల్లో బార్మర్-జోధ్ పూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయాలని రైల్వే నిర్ణయించింది. మరోవైపు లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో.. జోధ్ పూర్ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేశారు. మరోవైపు జైసల్మేర్ లోని డబ్లా గ్రామం నుంచి 100 కుటుంబాలకు చెందిన సుమారు 450 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# మండుతున్న తెలుగు రాష్ట్రాలు

## ఎండల ధాటికి ప్రజల బెంబేలు

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఎపిలోనూ ఎండలు మండుతున్నాయి. ఉభయగోదావరి జిల్లాల్లో ఎండల ధాటికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. భానుడి భగభగలకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. రాష్ట్రంలోకి ఇంకా నైరుతి రుతుపవనాలు ప్రవేశించలేదు. ఈ నెల 11వ తేదీన ఏపీలోకి ప్రవేశించి అక్కడే స్తంభించాయి రుతుపవనాలు. రాయలసీమ నుంచి నైరుతి రుతుపవనాలు ముందుకు కదల్లేదు. శ్రీహరికోట, కర్ణాటకలోని రత్నగిరి ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు నిలిచిపోయాయి. ఈపాటికి దేశంలోని సగానికి పైగా ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించాల్సి ఉంది. రుతుపవనాలు కదలకపోవటంతో పలు రాష్ట్రాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగుతోంది. రాష్ట్రంలో అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వర్షాకాలం వచ్చినా తీవ్రమైన ఎండలతో ప్రజలు సతమతమవుతున్నారు. తెలంగాణలో ఈ నెల 20 తర్వాత వర్షాలు పడే



అవకాశం ఉంది. దాదాపు 45 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. వాయువ్య దిశ నుంచి వీచిన పొడిగాలులతో వడగాలులు వీస్తున్నాయి.త ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. శుక్రవారం 268 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 235 మండలాల్లో గాడ్పులు, శనివారం 235 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 219 మండలాల్లో గాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తీవ్ర వడగాడ్పులు, ఎక్కువచోట్ల గాడ్పులు వీస్తాయని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. కాగా ఈనెల 17 తర్వాత రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో మిగిలిన ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయని, 19 నుంచి 23వ తేదీ మధ్య ఉత్తర కోస్తాకు తాకనున్నాయని ఇస్రో నిపుణుడొకరు తెలిపారు. ఈనెల 18వ తేదీన ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాకు ఆనుకుని బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనున్నందున రుతుపవనాల్లో కదలిక వచ్చి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. నెల 19 నుంచితిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
నిర్భయంగా ప్రజా సమస్యలను రాయగలరా?
ప్రజల సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా రాయగలనని అనుకొంటే, మీ రచనలకు మేము వేధిక కల్పిస్తాం. మామూలు విలేఖరిగా కాకుండా, ప్రజల వైపు నిలబడగల యువకులకు ఇదే మా ఆహ్వానం. మీ గురించి కింది నంబర్లకు వాట్సాప్ చేయండి.
మేము కోరుకొనే పట్టణాలు, మండలాలు :
1.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో : -
1. మెట్టుపల్లి 2. కరీంనగర్, 3. పెద్దపల్లి, 4. గోదావరిఖని, 5. సిరిసిల్ల, 6. వేములవాడ, 7. హుజురాబాద్,
2.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో :
1.నిజామాబాద్ టౌన్, 2. నిజామాబాద్, రూరల్, 3. కామారెడ్డి, 4. ఆర్మూర్, 5. బోధన, 6. బాన్సువాడ,
సంప్రదించాల్సిన ఫోన్ నం. 8106184733, 8381533331

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి
### కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య



జనగామ జూన్ 17 (ప్రజామంటలు): గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. శనివారం పాలకుర్తి మండలం పెద్దతండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసి 500 జనాభా పైబడిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. గిరిజన ప్రతినిధులు పారదర్శకంగా గ్రామాల అభివృద్ధికి వారే స్వయంగా ప్రతిపాదనలు సమర్పించి పనులు నిర్వహించుకోవడం శుభపరిణామం అని తెలిపారు. గిరిజనులు వారి సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలు పులాజి బాబా, దుర్గామాత , సంత్ సేవాలాల్ ప్రబోధనల ద్వారా సమాజానికి మంచి చేయాలనే సంకల్పంతో గిరిజనులు ఉంటారని ఈ గిరిజన దినోత్సవం రోజు వారి తో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతకుముందు గిరిజన సాంప్రదాయ నృత్యాలు కోలాటాలతో కలెక్టర్ అదనపు కలెక్టర్లకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిపిఓ రంగాచారి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ యాకంతారావు, ఎంపీడీవో అశోక్ కుమార్, తహసిల్దార్ పాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ఉద్యమిస్తాం
### కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్



కోరుట్ల టౌన్ జూన్ 17: (ప్రజామంటలు): కోరుట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని సమస్యల పరిష్కారంకై ఉద్యమించేందుకు సిద్ధం కావాలని కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఫోరమ్ కన్వీనర్, కో-కన్వీనర్ చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ లు తెలిపారు. శనివారం సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన ఫోరమ్ సమావేశంలో పట్టణానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులతో చర్చించారు. అనంతరం ఫోరమ్ సభ్యత్వ రుసుమును వంద చొప్పున నిర్ణయించగా మొదటి రోజు ఇరవై మంది సభ్యులుగా చేరినట్లు దీనిని పట్టణంలో విస్తృత పరిచి ఈనెల 24 వ తేదీన పూర్తి స్థాయిలో కమిటీ నిర్మాణం చేస్తామన్నారు. నిర్లక్ష్యానికి గురైన అనేక సమస్యలను పాలకుల దృష్టికి తీసుకవెళ్లి వాటి పరిష్కారంకై విజ్ఞప్తులు చేయనున్నట్లు కాని పక్షంలో ఉద్యమ బాట తప్పదన్నారు. కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందనీయమని కార్యాలయం తొందరగా నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తెవాలని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును కోరారు. ఈ సమావేశంలో ఫోరమ్ ప్రతినిధులు మానుక ప్రవీణ్, రాసకొండ పెద్ద దేవన్న, ఇలియాస్ ఖాన్, సుతారి రాములు, ఎన్నం రాధక్క, షాహిద్ మహ్మద్ షేక్, గజెల్లి రాజ గణేష్, పాతర్ల విజయ్,మిర్జా ముఖ్రమ్ బెగ్, మహ్మద్ రఫీ, రాస భూమయ్య, మహ్మద్ అబ్దుల్ అజీజ్, మాసం నరేందర్, ఎండి జావీద్ అలీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు ఒక్క లక్ష ఆర్థిక సహాయంలో పద్మశాలీలను చేర్చాలి
### పద్మశాలి బందు ఐదు లక్షలు ప్రకటించాలి





ఇబ్రహీంపట్నం జూన్ 17 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి రాపెల్లి సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు సమావేశం ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బిసి లకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయంలో పద్మశాలి కులం పేరు చేర్చక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. అదే విధంగా పద్మశాలిలకు ఐదు లక్షల రూపాయల విలువ గల పద్మశాలి బంధు ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నుండి మెట్ పల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్, పోలీసు స్టేషన్ వద్ద గల కెనాల్ పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు, మరియు మెట్ పల్లి ఆర్డీవో కి, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కి వినతిపత్రం సమర్పించారు. ఎంఎల్సి ఎల్. రమణ గారికి విషయం తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం పద్మశాలి అధ్యక్షులు చాట్ల గణేష్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల శ్రీహరి మరియు చిలివేలి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు నందగిరి గిరీష్, కోశాధికారి చిలివేరి శ్రీధర్, మారుతి, వినోద్, గుంటూక గంగాధర్, కంతం రాజ్ కుమార్,ప్రవీణ్ కుమార్, తుకారాం, రవి యామాపూర్, శ్రీ వర్ధన్, గుంటుక రాజగంగారామ్, జక్కని ముకుందం బొడ్డు మనోహర్, బింగి సురేష్, పద్మశాలి కుల సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్దాల రిజర్వేషన్ల ఏకపక్ష దోపిడీకి చరమగీతం పాడి
### వర్గీకరణతో కూడిన నూతన శకానికి నాంది పలకాలి



జనగామ జూన్ 17 (ప్రజామంటలు): ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ మాదిగల జన్మహక్కు అని, ఆ హక్కును చట్టరూపంలో సాధించుకునేందుకు మాదిగలు పాలకులపై యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణంలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించడానికి మాదిగల చైతన్య సభలు తాటికొండ గ్రామంలో నిర్వహించారు. ఎంఎస్పి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు చాడ ఏలీయా మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్యా,ఉద్యోగ,సంక్షేమ రంగాల్లో న్యాయబద్ధంగా అందాల్సిన వాటా దక్కక దగాకు గురైందని, రిజర్వేషన్లు ఎవరి జనాభా ప్రకారం వారు సమానంగా పంచుకోవాలని అంబేద్కర్ సూచించిన, ఒక సామాజిక వర్గమే దశాబ్దాల తరబడి రిజర్వేషన్లను ఏకపక్షంగా దోపిడీ చేస్తూ తీరని అన్యాయం చేశారని అన్నారు. దశాబ్దాల కాలంగా రిజర్వేషన్లలో జరుగుతున్న ఏకపక్ష దోపిడీకి స్వస్తిపలికి వర్గీకరణతో కూడిన నూతన శకనికి నాంది పలికేందుకు మాదిగ విద్యార్థులు యుద్ధసైనికులై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎం.ఎస్.పి. హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, జిల్లా నాయకులు నలిమెల నాగరాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్. మండల నాయకులు గుర్రం నవీన్ మాదిగ, గుర్రం అశోక్ మాదిగ, మారపాక వసంత్ మాదిగ, మారపాక సునీల్ మాదిగ, అనంతపురం ఈశ్వర్ మాదిగ, మారపాక జగన్ మాదిగ, మారపాక ప్రీతం మాదిగ, మారపాక అజయ్ మాదిగ, మారపాక రాజేష్ మాదిగ, మారపాక రవి ప్రసాద్ మాదిగ, బాణాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముందు బీజేపీ ధర్నా



ధర్మపురి జూన్ 17 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ%ా%. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి, మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా చాలామంది రైతులకు డబ్బులు రావడం లేదని వెంటనే రైతులకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ రైతు ఉద్యమాన్ని లేవనెత్తి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా డబ్బులు జమ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. బీసీ బందు పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతూ కుల ఆదాయ సర్టిఫికెట్లు కావాలని చెప్పేసి ఆఫీసులో రోజుల తరబడి తింపుకుంటున్నారని, వారికి వెంటనే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, ప్రతి ఇంటికి లక్ష రూపాయల చొప్పున బీసీ బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు సంగేపు గంగారాం, బెజ్జారపు లవణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్ర శేఖర్. కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్.ఎంపిటిసి అకుబత్తిని తిరుపతి, జిల్లా కిసాన్ మోర్చ పరిశోధన విభాగం కన్వీనర్ వేముల కరుణాకర్ రెడ్డి, జిల్లా దళిత మోర్చ కార్యదర్శి దొనకొండ నరేష్, సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, గాజుల రామదాసు, వీరేశం, రాంరెడ్డి, మల్లేశం. మల్కన్న హరీష్, నాగేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గో రక్షణ చట్టంని అమలు చేయాలి
### విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్



జగిత్యాలజూన్ 17 (ప్రజామంటలు): భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన పరిషత్ - గో రక్ష విభాగం, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మకర్ మాట్లాడుతూ.... గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఇదివరకు ప్రభుత్వం ఎ.పి. గో హత్య నిరోధక చట్టం 1977 అమలులోకి తెచ్చింది రాజ్యాంగంలోని 48, 51 నిబంధనలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవని ఈ చట్టాలను అమలు చేయవలసిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం వలన మన రాష్ట్రంలో ముఖ్యంగా భాగ్యనగరంలో ప్రతినిత్యం వేలాది గోవులు గోసంతతిని అక్రమంగా కళేబాలకు తరలించి నిర్దాక్షంగా వధిస్తున్నారని ఇలానే ఉంటే రాబోయే రోజుల్లో గో సంతతి అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున గో రక్షణ చట్టం ను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముక్ సుభాష్, విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు మామిడాల రాములు, పట్టణ కార్యదర్శి జిట్టవేని అరుణ్ కుమార్, బజరంగ్ దళ్ రాయికల్ ప్రకండ ప్రాముక్ వినయ్, తవుటు రామచంద్రం, ఏస్టిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథ్, సింగం గంగాధర్, ప్రశాంత్, నరేందర్, బడే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



బీర్పూర్ జూన్ 17 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో గిరిజన ఉత్సవంలో భాగంగా బీర్పూర్ మండల చిత్ర వేని గూడెం,చిన్న కొలవాయి, కందెన కుంట గ్రామలలో గిరిజన ఉత్సవాలలో పాల్గొని,శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, చిత్ర వేణి గూడెంలో 15.60 లక్షలతో నిర్మించిన కొమురం భీమ్ ఆదివాసీ భవన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ రాంచందర్ రావు, మాజీ జడ్పీటీసీ కొలముల రమణ, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్, సర్పంచ్ లు చిక్రం సుగుణ మారుతి, భీమక్క, రవీందర్, ఉప సర్పంచ్ చిక్రం భీం, శంకర్, రాంచందర్, ఎంపీటీసీ నారపాక రమ, గ్రామశాఖ అధ్యక్షుడు సిడెం బిలాజి రావు, రవీందర్, యూత్ మండల అధ్యక్షుడు గాజర్ల రాంచందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శీలం రమేష్,మండల ఉపాధ్యక్షులు రామకిస్ట్ గంగాధర్, జక్కినపెల్లి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ పొలాస వినోద్, సర్పంచులు రిక్కల ప్రభాకర్, ఘర్షకుర్తి శిల్ప రమేష్, మేసు దాసు, బందెలా మరియ, చుంచు నరేందర్, బోడ స్వప్న, ఎలగందుల లక్ష్మి, పర్వతం రమేష్, మహేందర్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండగా ఉంటా... అధైర్యపడోద్దు...
### బస్తీ వాసులకు మంత్రి తలసాని భరోసా
### బన్సీలాల్ పేటలో పర్యటన



సికింద్రాబాద్ జూన్ 17 (ప్రజామంటలు): అన్ని వేళలా అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఎవరు అధైర్యపడవద్దని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బస్తీ వాసులకు భరోసా ఇచ్చారు. శనివారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్ లోని రామస్వామి కాంపౌండ్, బర్కల బస్తీలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్న అందరి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి పథకం వర్తింప చేసి ఇల్లు నిర్మించుకొనే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. వారం రోజులలో రెవెన్యూ అధికారులు మీ ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. మిమ్మల్ని ఖాళీ చేయించి ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని మంత్రి దృష్టికి స్థానికులు తీసుకురాగా, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, మీరు ఉంటున్న ఇల్లు మీదే నని స్పష్టం చేశారు. స్థానికంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.30లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అదేవిధంగా పేద దళితుల కోసం ప్రభుత్వం దళిత బందు క్రింద రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుందని, అర్హులైన వారికి ఈ పథకాన్ని అందిస్తామని చెప్పారు. గాంధీ నగర్ లోని శ్రీ నాగదేవత ఆలయంలో నిర్వహించారు.

## లక్ష రూపాయల సహాయ పథకం యొక్క గడువు తేది పెంచాలి
### ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం
### రెవెన్యూ కార్యలయం ముందు నిరసన




హుస్నాబాద్ జూన్ 17 (ప్రజామంటలు): అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం పై హుస్నాబాద్ మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇచ్చిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి లకు ఇచ్చే ఒక లక్ష రూపాయల సహాయ పథకం లబ్ధిదారుల సర్వర్ డౌన్ ఇబ్బందులతో మీ సేవల చుట్టు తిరుగుతున్నారు అని హుస్నాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో 900 కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు పెండింగ్ లో ఉన్నాయని నమోదు గడువు ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నియోజకవర్గ నాయకులు పచ్చి మట్ల రవీందర్, పూదరిరవి,కాంగ్రెస్నాయకులు పున్న సది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 19న మహాజన్ సంపర్క్ అభియాన్ సభ



ధర్మపురి జూన్ 27 (ప్రజామంటలు): సోమవారం, 19వ తారీకు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని నంది చౌక్ వద్ద, మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి వస్తున్నారని, బహిరంగ సభను విజయవంతం చేయడానికి, పట్టణ కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బెజ్జరపు లవన్, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, బాకీ రాజేష్. నారవెని మూర్తి, అప్పం మల్లేష్, కస్తూరి రాజన్న, సత్యనారాయణ, ప్రణీత్, సంగి మాధవ్, కాశెట్టి హరీష్, అసం సురేష్, నరసింహులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేధావులపై ' ఉపా" కేసును ఉపసంహరించుకోవాలి

హుజూరబాద్ జూన్ 17 (ప్రజామంటలు): గత ఐదు దశాబ్దాలకు పైగా నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ మాట్లాడుతూ%ా%. రాస్తూ ప్రజల చైతన్యాన్ని పెంచుతూ, ప్రభుత్వాలకు సూచనలిస్తూ రాష్ట్ర, దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న పౌరహక్కుల నేత ప్రొ. హరగోపాల్ పై ఉపా చట్టం కింద ప్రభుత్వం కేసు నమోదు చేయడాన్ని హుజురాబాద్ జన సాహితి సంస్థ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రొ. హరగోపాల్ తోపాటు ప్రొ. పద్మజ షా, ప్రొ. కాశీమ్, విమలక్క,సంధ్య సహా ప్రజా సంఘాల్లో పనిచేస్తున్న 152 మందిపై కేసును నమోదు చేయడం అన్యాయమని జనసాహితి భావిస్తుంది. అక్రమంగా బనాయించిన ఉపా కేసును బేషరతుగా ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసింది. ప్రశ్నించే గొంతులకు అడ్డుకట్ట వేసేందుకు పాలకుల చేతికి ఆయుధంగా మారిన ఉపా చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలని హుజురాబాద్ జనసాహితి డిమాండ్ చేసింది.

## ఉరి వేసుకొని ఆత్మహత్య



మల్లాపూర్ జూన్ 17 (ప్రజామంటలు): మొగిలిపేట గ్రామానికి చెందిన దరిపల్లి ధర్మ రాజు 26 వయస్సు అనునతనికి గత మూడు సంవత్సరాల క్రితం వేములకుర్తి చెందిన కావ్యతో వివాహం జరిగి ఒక కుమారుడు, ఒక కూతురు సంతానం కలరు. అయితే గత కొన్ని రోజుల నుండి ఇంట్లో భార్య భర్తల మధ్య చిన్నచిన్న గొడవలు అవుతూ నిన్న సాయంత్రం సమయంలో కావ్య తన బంధువుల ఇంటికి వెళ్ళగా ధర్మరాజు మనస్తాపం చెంది జూన్ 17 ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేనపుడు ఇంట్లో ఉన్న బెడ్రూంలోని ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని చనిపోయినాడు. మృతుడి తండ్రి దరిపల్లి పెద్ద గంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## రైతులకు నానో యూరియా డి.ఎ.పి. వాడకం పై అవగాహన




భీమదేవరపల్లి జూన్ 17 (ప్రజామంటలు): ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంలో ఇఫ్కో కంపెనీ ఆద్వర్యములో శనివారం నానో యూరియా, నానో డి.ఏ.పి వాడకం గూర్చి రైతులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఇఫ్కో జిల్లా మేనేజర్ విశాల్ షిండే మాట్లాడుతూ నానో యూరియా, డిఎపి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బి. రవిందర్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి, యం.ఆర్ క్రుపాశంకర్, స్టేట్ మార్కెటింగ్ మేనేజర్, ఇఫ్కో, కె. దామోదర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, యం. రాం రెడ్డి, జనరల్ మేనేజర్, అప్జల్ పాష, మండల వ్యవసాయ అధికారి, యం. రాజు కుమార్ మండల వ్యవసాయ అధికారి, టి. కమలాకర్, ఏ.ఓ, టెక్నికల్, జె. వెంకటేశ్వర్ రావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్, సంఘ వ్యవసాయ అధికారులు, గోదాము ఇంచార్జులు పాల్గొన్నారు.

# రూ. 5000 ఆర్థిక సాయం చేసిన రెడ్డి సంఘం



చిగురుమామిడి జూన్ 17 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామ వాస్తవ్యులు ఇందుర్తి రెడ్డి సంఘం సభ్యులు గునుకుల కర్ణాకర్ రెడ్డి తల్లి గునుకుల లక్ష్మి శనివారం మృతి చెందగా ఇందుర్తి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దహన ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి మాజీ అధ్యక్షులు కొమెర మహేందర్ రెడ్డి డైరెక్టర్లు గునుకుల గణపతి రెడ్డి తో పాటు రెడ్డి సంఘం సభ్యులతో కలిసి కరుణాకర్ రెడ్డికి అందజేశారు. ఉమ్మడి రెడ్డి సంక్షేమం సంఘం ఇందుర్తి, గుణుకులపల్లి, అరకాలపల్లి గ్రామాల నుండి రెడ్డి సంఘం సభ్యుల కుటుంబ సభ్యులు ఎవరు మరణించిన సంఘం నుండి 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అధ్యక్షుడు గాదే రఘునాథ్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలి

### డిజెఎఫ్ డిమాండ్



మంచిర్యాల జూన్ 17 (ప్రజామంటలు): రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో జర్నలిస్టుల ందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సి.హెచ్.పి. వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. మంచిర్యాల జిల్లా డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు పార్వతి రాజిరెడ్డి, కుశ్నపల్లి తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుమల్ల గట్టయ్య లు మాట్లాడుతూ.... గతంలో కేసీఆర్ ప్రభుత్వం అనేకసార్లు వేదికల మీద జర్నలిస్టులందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటికీ ప్రభుత్వం విలేకరుల గోడును పట్టించుకోవడం లేదని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి కుమార స్వామి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దుర్గం వెంకట స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల నాగేష్, సమన్వయ కార్యదర్శి సురేష్, కోశాధికారి బత్తుల సతీష్, డిజెఎఫ్ సభ్యులు బుంగ సురేందర్, డిఆర్ స్వామి, డి. ప్రభాకర్, ఎం. రవీందర్, ఎన్. శ్రీనాథ్, కే. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కనుకులగిద్దె సర్పంచ్ గోపు కొమురారెడ్డి మృతి



హుజురాబాద్ జూన్ 17 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ సర్పంచును బలి తీసుకుంది. శంకరపట్నం మండలం కొత్తగట్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొమురారెడ్డి మృత్యువాత పడ్డారు. శనివారం తెల్లవారు జామున జరిగినట్టుగా భావి స్తున్న ఈ రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ మండలం కనుకులగిద్దె సర్పంచ్ గోపు కొమురారెడ్డి చనిపోయారు. టీఎస్ 02ఈవి, 5558 నెంబరు గల కారు అదుపు తప్పి చెట్టుకు ఢీ కొన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. కొమురారెడ్డి కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపునకు వెల్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టుగా తెలుస్తోంది. శంకరపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. కొమురారెడ్డి మరణ వార్త విని హుజురాబాద్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా

### టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి



మల్లాపూర్ జోన్ 17 (ప్రజా మంటలు): ఉపాధ్యాయ కుటుంబాలకు టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన కుటుంబ సంక్షేమ నీది భరోసామిస్తుందని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబటి భుమేశ్వర్ పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమ నిధి సభ్యత్వంలో భాగంగా బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను చేర్పించారు. ఉపాధ్యాయుల కుటుంబాల సంక్షేమానికి చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరివిగా చేరి తమ కుటుంబాలకు భరోసా చేకూర్చాలని కోరారు. ఉపాధ్యాయులు రెండువందల రూపాయల సభ్యత్వ రుసుము, వెయ్యి రూపాయల కార్పస్ ఫండ్ చెల్లించి సభ్యత్వం పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా కమిటి, అయా మండల కమిటీలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొలుగురి నరేశ్, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా సభ్యులు కొండ్ర అనిల్, జిల్లా సీనియర్ నాయకులు పబ్బ అనీల్, మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిరంజన్ గౌడ్, బబ్బురి రాజేందర్, తీట్ల లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్



జగిత్యాల జూన్ 17( ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ మంచినీళ్ళ దినోత్సవం, తెలంగాణ హరితోత్సవం, తెలంగాణ విద్యా దినోత్సవం, తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు. శనివారం రోజున రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ దినోత్సవాలలో ప్రజలు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ఎక్కువ మొత్తంలో హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. పండుగ వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రచార సామాగ్రి చేరేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ హరితొత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని, ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ విద్య దినోత్సవం. సందర్భంగా విద్యార్థులను భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేపడుతున్నామని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణకు హరిత దినోత్సవం సందబంగా ప్రతీ స్వయం సహాయక సంఘం మహిళా ద్వారా ప్రతీ గ్రామంలో మొక్కలు నాటించి సంరక్షించే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, తెలంగాణ మంచినీళ్ళ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం.డబ్బా గ్రామంలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామ, పట్టణ ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, హాజరయ్యే విదంగా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద, జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల సమక్షంలో ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు



జనగామ జూన్ 17 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో శనివారం ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక నెహ్రూ పార్క్ నుండి భారీ బైక్ ర్యాలీతో పూలవర్షంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. 50 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా జనగామ చౌరస్తాలో ఇమ్మడి యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడానికి జనగామ చేరుకోగా చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసే దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షులు తుంగ కౌశిక్ ఇమ్మడి యువసేన జిల్లా అధ్యక్షుడు సల్ల మహేష్ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్ టీజీవీబీ పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్ అబ్బాస్ టైక్వాండో అకాడమీ కోచ్ మహమ్మద్ అబాస్ జేఏసీ నాయకులు మధ్యల కార్తీక్, యాంకర్ ఝాన్సీ, ఇమ్మడి యువసేన నాయకులు ఎం శ్రీనివాస్, బింగి నరసింహులు, అపు, జయాల అరుణ్, ప్రముఖ డాన్సర్ సన్నీ మాస్టర్ ప్రముఖ ఫోటోగ్రాఫర్ లఖీ నర్సింగ్, రికార్డ్ గ్రహీతలు రుద్ర అనూష, అబ్బాస్ అకాడమీ విద్యార్థులు కావ్య శ్రీ, లలనశ్రీ, ప్రేమ్, దీకొండ హరీష్, చిట్కుల అశోక్, కందుకూరి, ఆగం అరుణ్, వీరస్వామి పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు ఎర్రాపూర్ తండాలో గిరిజన ఉత్సవం



ఇబ్రహీంపట్నం జూన్ 17 (ప్రజామంటలు): మండల పరిధిలోని ఎర్రపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో తెలంగాణ గిరిజనొత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి ఉత్సవంలో భాగంగా గిరిజన సంప్రదాయ వేషధారణ మరియు నృత్యం చేసుకుంటూ శ్రీ జగదాంబ మాత మరియు శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయమునకు ఊరేగింపుగా వచ్చి గిరిజన పూజారి ఆధ్వర్యంలో గిరిజన సాంప్రదాయ ప్రకారం హెూమం మరియు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం సర్పంచ్ శ్రీ నునావత్ శాంత జవహర్లాల్ గారి అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేసుకొని గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వారికి కల్పిస్తున్న సౌకర్యాలను వారికి ఇస్తున్న రిజర్వేషన్లను మరియు వారి అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాలను మరియు గిరిజనులు సాధించిన ప్రగతిని ఇట్టి గ్రామసభలో చదివి వినిపించడమైనది. తదనంతరం తండా పెద్దలను మరియు నాయకులకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. తదుపరి భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి పాత శ్రీనివాస్ సార్, మండల పంచాయతీ అధికారి డి. కృపాకర్ సార్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ సార్, రాజేందర్ సార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాలుగు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ గిరిజన పెద్దలు నాయకులు, మహిళా సంఘాలు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు గ్రామం లోని ప్రజలందరూ పాల్గొని ఇట్టి గిరిజన ఉత్సవాన్ని విజయవంతం చేశారు. హించిన పూజలలో పాల్గొన్నారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి, పాల్గొన్నారు.

# త్వరలోనే పోడు పట్టాల పంపిణీ

- గిరిజనుల ఆశలు నెరవేర్చిన కెసిఆర్
- తెలంగాణ గిరిజనోత్సవంలో పోచారం శ్రీనివాస రెడ్డి



కామారెడ్డి,జూన్17 : గిరిజన, బంజారాల దశాబ్దాల కలలను నిజం చేసిన గొప్ప వ్యక్తక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని శాసనసభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని 1.50 లక్షల మంది గిరిజన రైతులకు నాలుగు లక్షలకు ఎకరాలకు పైగా పోడు భూములకు చెందిన పట్టాలను ప్రభుత్వం అందించనుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి నేటి వరకు గిరిజనులకు ప్రభుత్వం మొత్తం రూ. 53,417 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 3146 తాండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చారని వివరించారు.గిరిజన రిజర్వేషన్లను ఆరుశాతం నుంచి 10 శాతానికి పెంచారని వెల్లడించారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ గిరిజనోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.7 కోట్లతో నిర్మిస్తున్న గిరిజన బాలుర వసతి గృహం, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. స్పీకర్ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 55వేలమంది గిరిజన యువతులకు రూ.1,306 కోట్ల నగదు సహాయాన్ని అందించారని చెప్పారు.రైతుబంధు పథకం ద్వారా 8.2 లక్షల మంది గిరిజన రైతులకు రూ. 8305 కోట్లు, 3.5 లక్షల మంది గిరిజను లకు ఆసరా పెన్షన్ల కింద రూ.4,500 కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తరువాతనే సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజును అధికారికంగా జరుపుతున్నామని అన్నారు. 98 గిరిజన గురుకుల పాఠశాలలను ప్రభు త్వం మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , బాన్సువాడ, బోధన్ ఆర్డీవోలు రాజాగౌడ్, రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, మోహన్ నాయక్, బద్యా నాయక్, పెర్క శ్రీనివాస్, మాజీద్, విఠల్, ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు

### ఎత్తివేయాలని డిజిపికి సిఎం కెసిఆర్ ఆదేశం

హైదరాబాద్,జూన్17 : పౌరహక్కుల నేత, హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్,ఇతరులపై నమోదైన దేశ ద్రోహం కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వారిపై ఉపాకేసులు ఎత్తివేయాలని డీజీపీ అంజనీ కుమార్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీచేశారు.ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులపై 2022, ఆగస్టు 19న ములుగు జిల్లా , ఆయుధాల చట్టం, భారత శిక్షాస్మృతిలోని 10 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్, ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లున్నాయి. ఈ క్రమంలో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై కేసు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. హరగోపాల్ సహా ఇతరుల మీద పెట్టిన యూఏపీఏ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ అంజనీకుమార్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. హరగోపాల్, లేట్ జస్టిస్ సురేష్, జర్నలిస్ పద్మజా షాలపై ఉపా కేసులు ఎత్తి వేయాలని కేసీఆర్ ఆదేశించారు. మొత్తం 152 మందిలో కేవలం ముగ్గురి మీద మాత్రమే కేసు ఎత్తివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మిగితా వారికి సంబంధించి స్పష్టత రావాల్సి ఉంది. కాగా.. ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు నమోదైన విషయం తెలిసిందే. 2022 ఆగస్టులో 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), ఆయుధాల చట్టం, భారత శిక్షాస్మృతిలోని 10 సెక్షన్‌ల కింద కేసులు నమోద య్యాయి. హరగోపాల్‌తో పాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులు ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా ఉన్నారు. మావోయిస్టు పుస్తకాల్లో హరగోపాల్ పేరు ఉందంటూ పోలీసులు కేసు నమోదు చేశారు.పీపుల్స్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ అధ్యక్షుడు చంద్రమౌళి బెయిల్ పిటిషన్ సందర్భంగా పోలీసులు ఈ కేసును బయటపెట్టారు. చంద్రమౌళిని రెండు నెలల కింద పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అతడిపై మరిన్ని కేసులు ఉన్నట్లు.. బెయిల్‌పై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తెలియజేశారు. మొత్తం అన్ని కేసుల వివరాలూ అందజేయాలని కోర్టు ఆదేశించడంతో పోలీసులు ఈ ఎఫ్ఐఆర్‌ను ప్రస్తావించడంతో బయటపడింది. నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్ (జస్టిస్ సురేశ్ ఎఫ్ఐఆర్ నమోదయ్యేనాటికే చనిపోయారు) ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లున్నాయి. అయితే హరగోపాల్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడం పట్ల ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు భగ్గుమన్నాయి. హరగోపాల్ సహా ఇతరులపై వెంటనే కేసును ఉపసంహరించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. హరగోపాల్‌పై కేసు నమోదు అవడాన్ని దాదాపు పది వామపక్షాలు తీవ్రంగా ఖండించాయి. అభ్యుదయ భావాలతో, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తున్న హరగోపాల్‌కు మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో తెలంగాణ ప్రభుత్వం ఆయనపై దేశద్రోహం కేసును బనాయించడం అప్రజాస్వామికమని వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. వెంటనే హరగోపాల్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డీజీపీకి ఆదేశించారు.

# వీర్లగడ్డ తండాలో ఘనంగా గిరిజన దినోత్సవం

### హాజరైన డిఆర్డిఓ శ్రీనివాసకుమార్



భీమదేవరపల్లి జూన్ 17 (ప్రజామంటలు): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసిఆర్ పక్కా ప్రణాళికలు అమలు చేసి గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ వంగ రవి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని వీర్లగడ్డ తండాలో శనివారం గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ మాట్లాడుతూ స్వయం పాలన ధ్యేయంగా తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఏ. శ్రీనివాస కుమార్, డిపిఓ జగదీశ్వర్, డిపిఆర్ఓ లక్ష్మణ్ గ్రామ సర్పంచ్ తుకారాం, మల్లారం సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, ఎంపిటిసి జి. లలిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ - తక్కళ్లపల్లి శివార్లలో ప్రధాన రహదారిపై టాటా ఎసి వాహనం - బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో బైక్ పై ఉన్న పొలాస కు చెందిన భార్య భర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు.

# ప్రపంచంలోనే ఉత్తమ ప్రధాని గా మోదీ బీజేపీ నేత పొట్లకాయల



సికింద్రాబాద్ జూన్ 17 (ప్రజామంటలు): తొమ్మిది ఏండ్లలో దేశంలో అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలతో దూసుకెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే ఉత్తమ ప్రధానిగా చరిత్రలో నిలిచిపోతారని బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.... వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న బీజేపీ సర్కార్ తెలంగాణలోనూ రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. 9 ఏండ్ల పాలనలో తెలంగాణకు లక్షల కోట్ల నిధులను కేటాయించిన మోదీ నాయకత్వానికి తెలంగాణ ప్రజలు పట్టం కట్టబోతున్నారని తెలిపారు. పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలనేది బీజేపీ లక్ష్యమని, ఆ దిశగా తెలంగాణకు 12 మెడికల్ కాలేజీలను ఇవ్వడం జరిగిందన్నారు.

# నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సాంకేతిక వినియోగంపై అవగాహన

జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం 06:00 గంటలకు సుమంగళి గార్డెన్లో నిర్వహించే కార్యక్రమంలో పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై , సైబర్ క్రైమ్, షీ టీమ్స్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ ,మొదలగువాటి పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# తండాలను పంచాయితీలుగా చేసిన ఘనత కెసిఆర్‌దే

### గిరజనోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి



వరంగల్,జూన్17 : తండాలు, ఆదివాసి గ్రామాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా పర్వత గిరి మండలం, మాల్యా తండాలో తెలంగాణ గిరిజన సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 3,146 తండాలను, ఆదివాసీ గ్రామాలను గ్రామ పంచాయతీలుగా చేశారని తెలిపారు. గిరిజనుల గృహవసరాల కోసం 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. గిరిజనులకు నాణ్యమైన విద్య అందించడానికి గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

# మోడీ మళ్లీ నెగ్గితే నియంతృత్వం తప్పదు

## ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆందోళన

న్యూఢిల్లీ,జూన్16 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ మరోసారి విజయం సాధిస్తే దేశం నియంతృత్వంలోకి వెళుతుందని ఆప్ జాతీయ ప్రతినిధి, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ దేశ రాజ్యాంగాన్ని మార్చి తాను బతికున్నంత వరకూ దేశానికి ఆయననే రాజుగా ప్రకటించుకునే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రానున్న 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో పోటీ చేయకుంటే తాము మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో పోటీకి దూరంగా ఉంటామని ఆప్ ప్రతిపాదించింది. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి వ్యవస్థలను ఉసిగొల్పి విపక్ష నేతలను జైళ్లలో పెట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ పార్టీపైనా ఆప్ నేత విమర్శలు గుప్పించారు. ఆప్ ఆలోచనలను కాంగ్రెస్ కాపీ కొడుతున్నదని ఆరోపించారు. నాయకుల కొరత కాంగ్రెస్‌ను వేధిస్తుండగా, ఆ పార్టీకి ఐడియాలు కూడా కరువయ్యాయని ఎద్దేవా చేశారు. ఉచిత విద్యుత్, నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఆప్ ఐడియాలు, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కాపీ కొడుతోందని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రణాళికలకు అరవింద్ కేజ్రీవాల్ గ్యారంటీలు అని పేరు పెట్టగా కాంగ్రెస్ ఈ పదాన్ని కూడా కాపీ కొట్టిందని అన్నారు. ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ఆప్ నిరసనలకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించని నేపథ్యంలో ఆప్ నేత భరద్వాజ్ కాంగ్రెస్‌పై విమర్శలకు దిగడం గమనార్హం.

# వివేకా హత్యకేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

- చంచల్‌గూడ జైలులో ఉన్న ఆరుగరికి 30 వరకు రిమాండ్

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : మాజీ మంత్రి వైఎస్ వివేకాంద రెడ్డి హత్య కేసులో నిందితుల రిమాండ్‌ను సీబీఐ కోర్టు పొడిగించింది. చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న ఆరుగురు నిందితులను శుక్రవారం సీబీఐ కోర్టులో హాజరు పరిచారు. విచారణ సందర్భంగా ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమా శంకర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి రిమాండ్‌ను ఈనెల 30 వరకు పొడిగిస్తూ సీబీఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2019 మార్చి 15న వైఎస్ వివేకా దారుణ హత్యకు గురయ్యారు. వివేకా గుండెపోటుతో మృతి చెందారని అనుమానం వ్యక్తం చేసిన కుటుంబసభ్యులు ఆయన శరీరంపై గాయాలు ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వివేకాది హత్య అని తేలడంతో పలువురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అప్పటి నుంచి ఈ కేసు తెలంగాణ హైకోర్టు, సీబీఐ కోర్టు, సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతుంది. వైఎస్ వివేకా కూతురు సునీత న్యాయవాది కావడంతో ఇటీవల సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించారు. నిందితుల్లో ఒకరైనా కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సీబీఐ విచారణకు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవినాష్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ప్రస్తుతం బెయిల్ రద్దుపై వాదనలు కొనసాగుతున్నాయి. కాగా తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు అవినాష్‌రెడ్డి ప్రతి శనివారం సీబీఐ అధికారుల ముందు విచారణకు హాజరు అవుతున్నారు.

# డిప్లమా కోర్సుల ఫీజుల నియంత్రణ

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

హైదరాబాద్,జూన్16(ప్రజామంటలు) : డిప్లొమా కోర్సుల ఫీజుల నియంత్రణపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిప్లొమా కోర్సులను ఏఎఫ్‌ఆర్‌సీ పరిధిలోకి తేవాలని గతేడాది సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలు తీసుకొచ్చింది. సాంకేతిక విద్యా శాఖ ప్రతిపాదనలపై గతేడాది ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకో లేదు. కౌన్సెలింగ్ ప్రారంభమైనందున ఫీజులు పెంచాలని హైకోర్టులో ఐదు ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. ఫీజుల నియంత్రణపై వివరణ ఇవ్వాలని ఆదేశించినా విద్యాశాఖ కార్యదర్శి స్పందించకపోవడంతో హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ నేరుగా వచ్చి వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. వారంలోగా విద్యాశాఖ నిర్ణయం తీసుకుంటుందని హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. విద్యాశాఖ కార్యదర్శి వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. అయితే విద్యాశాఖ కార్యదర్శి ఏ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపించడం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. పాలిటెక్నిక్ కాలేజీలు కోరినట్లుగా ఫీజుల పెంపునకు అనుమతించక తప్పడం లేదని న్యాయస్థానం పేర్కొంది. ఫీజును రూ.40వేలకు పెంచేందుకు ఐదు పాలిటెక్నిక్ కాలేజీలకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏఎఫ్‌ఆర్‌సీ పరిధిలోకి తేవాలన్న ప్రతిపాదనలపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం తక్కువగా ఫీజు ఖరారు చేస్తే విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని కాలేజీలకు హైకోర్టు షరతు విధించింది. ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల ఫీజులపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 26కి వాయిదా వేసింది.

# రికార్డు స్థాయిలో యాసంగి ధాన్యం రాక

- 64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ఒక్కరోజే రైతుల ఖాతాల్లో 3,000 కోట్లు జమ
- పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ యాసంగిలో రైతాంగానికి సంపూర్ణంగా అండగా ఉండి, పకృతి వైపరీత్యాలకు ఎదురెళ్లి ధాన్యం సేకరణ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శుక్రవారం ఒక్కరోజే రైతుల ఖాతాల్లోకి రూ. 3,000 కోట్లు విడుదల చేశామని, మిగతా మొత్తాన్ని సైతం 20వ తేదీకల్లా రైతులకు అందజేస్తామన్నారు. ఈ యాసంగిలో గురువారం వరకూ 64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11 లక్షల మంది రైతుల నుండి సేకరించామని మంత్రి తెలిపారు. ఈ ధాన్యం విలువ రూ. 13,264 కోట్లు అని పేర్కొన్నారు. అకాల వర్షాల వంటి విపత్కర పరిస్థితులను ముందుగా అంచనా వేసి పది రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కన్నా అధికంగా 7,034 కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతు చెంతకే వెళ్లి ధాన్యం సేకరణ చేశామని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా సేకరణ పూర్తై 6143 కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 18 జిల్లాల్లో సంపూర్ణంగా సేకరణ పూర్తయిందని మిగతా జిల్లాల్లోనూ ఆదివారం వరకూ పూర్తి చేస్తామన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా కోతలు చేసిన ప్రాంతాల రైతుల ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లు చేసేందుకు వీలుగా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. గత సీజన్ కన్నా 15 లక్షల మెట్రిక్ టన్నులను అధికంగా సేకరించామని మంత్రి గంగుల తెలిపారు.

# తెలంగాణలో అభివృద్ధికి 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు

## వివిధ కార్యక్రమాల ద్వారా ఖర్చు చేసిన మొత్తం వెల్లడి

## రిపోర్టు టే పీపుల్ పేరిట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

హైదరాబాద్,జూన్17(ప్రజామంటలు) : కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసిందని తన రిపోర్టు ద్వారా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచీ కేంద్రం తెలంగాణకు రూ. 8,379 కోట్లు ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై బాగ్ లింగంపల్లిలో కిషన్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఎటువంటి సాయం అందడం లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు ప్రకటనలు చేస్తూండటంపై తెలంగాణ బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఈ ఆరోపణల్ని ఖండిచేందుకు ప్రజల ముందు.. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను బయట పెట్టారు. 'రిపోర్టు టూ పీపుల్' పేరుతో తెలంగాణ ప్రజల ముందు ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా, ఏజెన్సీల ద్వారా ఎంత అప్పులు ఇచ్చామో ప్రజల ముందు పెడుతున్నట్లు చెప్పారు. గతంతో పోలిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల శాతం పెరిగిందని కిషన్ రెడ్డి తన రిపోర్టులో తెలిపారు. రాష్ట్రాలకు సంపూర్ణ సహకారంలో భాగంగా తెలంగాణకు కేంద్రం రూ. 1.78 లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. రోడ్ల కోసం రూ.1.08 లక్షల కోట్లు, రైల్వేల కోసం రూ. 32,823 కోట్లు కేటాయించిందని చెప్పారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే తీరుస్తుదన్నారు. జీఎస్టీ పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తి గత ఋణాలు కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ



కార్యక్రమానికి బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, గరికపాటి మోహనరావు, వివేక్, మర్రి శశిధర్ రెడ్డి, పొంగులేటి ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ వచ్చారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో కూడా ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే భరించింది. జీఎస్టీ పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తి గత ఋణాలు కేంద్రం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. పార్లమెంట్ నియోజకవర్గాల అభివృద్ధి నిధులు కింద రూ.983 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చింది. రాష్ట్రాల పన్నుల వాటా పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచిందని కిషన్‌రెడ్డి తెలిపారు. బస్తీ దవాఖానాల కోసం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.902 కోట్లు. 2014 నుంచి పన్నుల వాటా రూపంలో తెలంగాణకు అందిన మొత్తం రూ.1.60 లక్షల కోట్లు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్రం.. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.6,438 కోట్లు. కరోనా టైంలో అత్యవసర ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజీ కింద తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.685 కోట్లు. తెలంగాణలో 7.8 కోట్ల కరోనా డోస్‌లు ఉచితంగా కేంద్రం ఇచ్చింది. ఇందుకోసం తెలంగాణకు కేంద్రం ఖర్చు చేసిన నిధులు రూ.1800 కోట్లని కిషన్‌రెడ్డి వివరించి చెప్పారు.తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న 18 వందేభారత్ రైళ్లలో రెండు తెలంగాణలో నడుస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అనేక రైల్వే స్టేషన్ల అబివృద్ధి చేస్తున్నామని చెప్పారు. భూ సేకరణ కారణంగా వరంగల్, కొత్తగూడెం విమానాశ్రయాల ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో 11 సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులను కేంద్రం మంజూరు చేసిందని చెప్పారు. రోడ్ల నిర్మాణంలో గుజరాత్ కంటే తెలంగాణకే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వని కారణంగా ఎంఎంటీఎస్ రెండవ దశ చాలా రోజులు ఆలస్యమైందని చెప్పారు. చివరకు కేంద్ర ప్రభుత్వం మొత్తం ఖర్చు భరించనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కొంత భూమి ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

# తండాలను పంచాయితీలు చేసిన ఘఘనత కెసిఆర్‌ది

## తండాల్లో అద్భుతమైన అభివృద్ధి పనులు

## శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి,జూన్17 : గ్రామ పంచాయతీలుగా మారిన తాండాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో తండాలను పంచాయితీలుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్ తాండాలోని జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయ 16వ వార్షికోత్సవానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో కూడా స్పీకర్ పాల్గొన్నారు. రూ. 32.50 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, షెడ్డు, ప్రహారీ గోడ, సీసీ ప్లాట్‌ఫాంలను స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని తాండాలలో జగదాంబ మాతా, సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఆలయాలను అందరూ మంచిగా నిర్మించుకున్నారు. గ్రామ పంచాయతీలుగా మారిన తాండాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర




అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నస్రుల్లాబాద్‌లోని ఎస్‌టీ గురుకుల పాఠశాలలో జరిగే తెలంగాణ గిరిజనోత్సవానికి అందరూ హాజరు కావాలని స్పీకర్ పిలుపునిచ్చారు. గిరిజన బాలికల విద్య కోసం మన నియోజకవర్గంలోని హన్మాజిపేట ? కోనాపూర్ వద్ద బాలికల గురుకులం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. భవనాల నిర్మాణం కోసం రూ. 12 కోట్లు నిధులు కూడా మంజూరు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు జూన్ 26న గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందజేస్తామని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# బాలుడి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

## పరారీలో ఉన్న మరొకరి కోసం పోలీసుల వేట

## హత్యపై స్పందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల,జూన్17 : చెరుకుపల్లి మండలం రాజోలులో అవాంఛనీయ ఘటన జరిగిందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాలుడి హత్యపై ఎస్పీ మీడియాకు వివరణ ఇచ్చారు. శనివారం ఆయన బాపట్లలో మీడియాతో మాట్లాడుతూ పదో తరగతి చదువే విద్యార్థి అమర్నాథ్‌ను పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపారన్నారు. దీనిపై హత్య కేసు నమోదు చేశామని, ఈ ఘటనలో నలుగురు పాల్గొన్నారని తెలిపారు. ప్రధాన నిందితుడు పాము వెంకటేశ్వరరెడ్డితో పాటు మరో ముగ్గురు కూడా ఈ హత్యలు పాల్గొన్నారన్నారు. వారిలో ముగ్గురిని అరెస్టు చేశామని, మరొకరు పరారీలో ఉన్నారని ఎస్పీ చెప్పారు. అమర్నాథ్ సోదరిని వెంకటేశ్వర రెడ్డి వేదిస్తున్నాడని, ఈ విషయం తెలుసుకున్న అమర్నాథ్.. తన సోదరిని వేధిస్తున్నట్లు అందరికీ ప్రచారం చేస్తున్నాడని వెంకటేశ్వరరెడ్డి ఆగ్రహించాడని, కక్ష పెంచుకుని అమర్నాథ్‌ను చంపడానికి కుట్ర చేశాడని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనలో రాజకీయ కోణం ఏమీ లేదని, వ్యక్తిగతంగా జరిగిన ఘటన మాత్రమేనన్నారు. దీనికి రాజకీయ రంగు పులమొద్దని చెబుతున్నామన్నారు. గతంలో ఈ గొడవకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు లేదని, ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అనుమానితులను అరెస్టు చేశామన్నారు. క్లూస్ టీం రెండు సార్లు ఘటనా స్థలాన్ని పరిశీలించిందని ఎస్పీ తెలిపారు శుక్రవారం విద్యార్థి అమర్నాథ్‌ను పాము వెంకటేశ్వర రెడ్డి, మరో ముగ్గురు యువకులు కలిసి దారుణంగా హత్య చేశారు. ట్యూషన్‌కు వెళ్లి వస్తున్న విద్యార్థిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. విద్యార్థి హాహాకారాలతో స్థానికులు అక్కడకు చేరుకుని మంటలు ఆర్పి వేసి విద్యార్థిని ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన విద్యార్థి మృతి చెందాడు. తన అక్కను వేధించడంపై ప్రశ్నించినందుకు అమర్నాథ్‌ను నిందితులు ఇంత దారుణంగా హత్య చేశారు. తనను ప్రశ్నించడంపై ఆగ్రహంతో స్నేహితులతో కలసి పాము వెంకటేశ్వర రెడ్డి... అమర్నాథ్‌ను పెట్రోలు పోసి తగలబెట్టాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కన్నబిడ్డ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# మళ్లీ పుంజుకుంటున్న నిర్మాణరంగం

## ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావాలి

## ఎక్స్‌-2023 ప్రాంభోత్సవంలో మంత్రి అమర్నాథ్

విశాఖపట్టణం,జూన్17 : రాష్ట్రంలో నిర్మాణ రంగానికి చేయూతను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. విశాఖ ఎంవిపి కాలనీ లోని గాదిరాజు ప్యాలెస్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఏర్పాటు చేసిన కాంటక్ ఎక్స్‌-2023ని మంత్రి అమర్నాథ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నానాథ్ మాట్లాడుతూ ... కోవిడ్ తరువాత ఇప్పుడిప్పుడే నిర్మాణం పుంజుకుంటుందని, అందుకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో దేశంలోని 8 వ అతిపెద్ద నగరంగా, జనాభాపరంగా పదవ నగరంగా, 9వ సంపదమంతమైన నగరంగా విశాఖ నగరం ఖ్యాతిని అర్జించింది అని అమర్నాథ్ చెప్పారు. ఈ నగరాన్ని మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశంలో ప్రముఖ నగరాల అభివృద్ధిలో బిల్డర్స్ అసోసియేషన్ పాత్ర కీలకంగా ఉందని, విశాఖ అభివృద్ధికి కూడా బిల్డర్స్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే విశాఖ నగరం రాష్ట్రానికి భవిష్యత్తుగా మారిపోతుందని అమర్నాథ్ తెలిపారు. నిర్మాణ రంగంలో రానున్న రెండు సంవత్సరాలలో 1.2 ట్రిలియన్ డాలర్లు వెచ్చించనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇందులో 250 సెక్టర్లు ముడిపడి ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణరంగంలో సాంకేతికత ట్రాన్స్‌ఫార్మింగ్ అవుతోందని 2000 కోట్లు పెట్టుబడితో నిర్మాణం చేపడుతున్న ఒక సంస్థ కేవలం 600 మంది కార్మికులను మాత్రమే వినియోగించుకుంది అంటే సాంకేతిక పరిజ్ఞానం ఏ మేరకు పెరిగిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఆయా పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ లేబర్ ను అందుబాటులోకి తెచ్చేందుకు 192 స్కిల్ హబ్బులను ఏర్పాటు చేశామని అమర్నాథ్ ప్రకటించారు. కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులను వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎఐ చైర్మన్ కే వెంకటేశ్వర్లు, బిఎఐ ఏపీ చైర్మన్ బి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వడప్రాసాదాల అమ్మకం

## భక్తులకు అందుబాటులోకి తెచ్చామన్న ఇవో

శ్రీశైలం,జూన్17:భక్తుల సౌకర్యార్థం శ్రీశైలం దేవస్థానం వడ ప్రసాదం అందుబాటులోకి తెచ్చింది. ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద లడ్డూ, పులిహోరలతోపాటు వడ ప్రసాదం కూడా కొనుగోలు చేయొచ్చునని దేవస్థానం ఈఓ ఎస్ లవన్న తెలిపారు. 45 గ్రాముల వడ ప్రసాదం ధర రూ.20గా నిర్ణయించారు. శుక్రవారం నుంచి వడ ప్రసాదం విక్రయం ప్రారంభించారు. తొలుత ఈవో ఎస్ లవన్న.. వడ ప్రసాదం కొనుగోలు చేసి వాటి విక్రయాలకు శ్రీకారం చుట్టారు. ఈఓ లవన్న మాట్లాడుతూ భక్తుల రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు వడ ప్రసాదాలు తయారు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలని సంబంధిత విభాగం సిబ్బందిని,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదాల విక్రయ విభాగపు పర్యవేక్షురాలు పీ దేవిక, గుమస్తా జీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. లోక కల్యాణం కోసం కృతిక నక్షత్రం సందర్భంగా శ్రీశైలం దేవస్థానం పరిధిలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణం లోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం, కృతికా నక్షత్రం, షష్టి తిథి రోజుల్లో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి దేవస్థానం సేవగా విశేష అభిషేకం, పూజాదికాలు నిర్వహిస్తు న్నారు. కుమార స్వామికి పూజలు చేయడం వల్ల లోక కల్యాణమే కాక ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, వ్యాపార వ్యవహారాల్లో ఆటుపోట్లు తగ్గి ఆయా పనులు సక్రమంగా సాగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు తదితరాలు తొలగిపోతాయి. సంతానం కోసం పూజలు చేసే వారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి, వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన పండితులు సంకల్పం పఠించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

## అబ్దిదారులకు చెక్కులు అందించిన కొప్పల

కరీంనగర్,జూన్17 : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పాలిట ఆపద్బాందవుడు అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో రూ. 59,24,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 193 మంది లబ్దిదారులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యమందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పాలిట ఆపద్బాంధవుడు అని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజక వర్గ పరిధిలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి, ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంత్రి కొప్పుల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీలు బత్తిని అరుణ, సుధారాణి, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కింలో కుంభవృష్టి వరదల్లో చిక్కుకున్న పర్యాటకులు

గ్యాంగ్‌టక్,జూన్17 : సిక్కింలో కుంభవృష్టిగా వర్షం కురిసింది. దీంతో ఆకస్మిక వరదలు పోటెత్తడంతో 2 వేలకుపైగా పర్యాటకులు చిక్కుకుపోయారు. వారిలో దేశీయ పర్యటకులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గురువారం నుంచి ఉత్తర సిక్కింలోని మంగాన్ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. దీంతో పెంగాంగ్ సప్లయ్ ఖోలా వద్ద మంగాన్ జిల్లా కేంద్రం నుంచి చుంగ్‌థాంగ్ వెళ్లే రోడ్డును వరద ముంచెత్తింది. దీనివల్ల రోడ్డు కోతకు గురవడంతో లెచెన్, లచుంగ్ ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులు అక్కడి హోటళ్లలోనే చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు.వారిలో 1975 మంది దేశీయ పర్యాటకులుగా, 36 మంది విదేశీయులు ఉన్నారని వెల్లడించారు. విదేశీయుల్లో 23 మంది బంగ్లాదేశీయులు, మరో పది మంది అమెరికా, ముగ్గురు సింగపూర్‌కు చెందినవారని చెప్పారు. అదేవిధంగా 345 కార్లు, 11 బైకులు బురదలో కూరుకుపోయాయన్నారు. వరదలు ఆగిన తర్వాత రోడ్డుకు మరమ్మతులు చేస్తామని వెల్లడించారు

# ఫేక్ వార్తను పోస్ట్ చేసిన బిజెపి నేత అరెస్ట్

చెన్నై,జూన్17 : తమిళనాడుకు చెందిన బీజేపీ నేత సూర్యను అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో అతను నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నాడు. తమిళనాడు బీజేపీ ప్రధాన కార్యదర్శిగా సూర్య కొనసాగుతున్నాడు. మధురైలో శానిటేషన్ వర్కర్ మరణంపై తన ట్వీట్‌లో ఫేక్ వార్తను ఆయన పోస్టు చేశారు. పారిశుద్ధ్య కార్మికుడి మృతి పట్ల ఎంపీ వెంకటేశన్ మౌనంగా ఉన్నారంటూ కూడా తన ట్వీట్‌లో బీజేపీ నేత విమర్శలు చేశారు. తమ నేతను అరెస్టు చేయడాన్ని బీజేపీ పార్టీ ఖండించింది. భావ స్వేచ్ఛను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆరోపించారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఆ అరెస్టును ఖండించారు.

# గుజరాత్‌లో హింసాకాండ: ఒకరు మృతి

జునాగడ్,జూన్17 : గుజరాత్‌లోని జునాగడ్‌లో జరిగిన తాజా హింసాత్మక ఘటనలో ఓ వ్యక్తి మరణించాడు. రాళ్లు రువ్విన ఘటనలో ఓ కొందరు పోలీసులు గాయపడ్డారు. అక్రమ రీతిలో నిర్మించిన మసీదును తొలగించేందుకు యాంటీ ఎంక్రోచ్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఆ సమయంలో ఘర్షణలు తలెత్తాయి. నిరసన చేపడుతున్న స్థానికులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గుంపును చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు దిగారు. నగరంలోని మేజెవాడి గేటు వద్ద నిర్మించిన మసీదుకు వారం క్రితమే జునాగడ్ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చినట్లు ఎస్పీ రవి తేజ తెలిపారు. ఆ నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్లను అయిదు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు.

# సెప్టెంబర్ కోటా శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్లు

తిరుమల,జూన్16 : తిరుమల తిరుపతి దేవస్థానం షెడ్యూల్ ప్రకారం శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబరు నెల కోటాను జూన్ 19న విడుదల చేయనుంది. యాత్రికులు వెబ్ సైట్ లో టికెట్లు బుక్ చేసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. సెప్టెంబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీ డిప్ కోసం జూన్ 19న ఉదయం 10గంటల నుంచి 21వ తేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారుచేసుకోవాల్సి ఉటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకరణ సేవ టికెట్లను జూన్ 22న ఉదయం గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబరు నెల కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకరణ సేవ వర్చువల్ సేవల కోటాను, వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబరు నెల అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23న ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను జూన్ 22న ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రెచ్చిపోయిన ప్రభాస్ ఫ్యాన్స్

## సినిమా బాగాలేదన్న వ్యక్తికి దేహశుద్ధి



ప్రభాస్ ఆదిపురుష్ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎంతోకాలం నుంచి ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా శుక్రవారం వారి ఎదురుచూపులకు తెరపడింది. ప్రభాస్‌ని రాముడిగా చూసేందుకు ప్రేక్షకులు క్యూ కట్టారు. రాముని కథను కళ్లారా చూసి ఆనందించారు. అయితే, ఎంత అద్భుతమైన సినిమా అయినా, అందరికీ నచ్చాలని రూల్ ఏమీ లేదు. ఓ వ్యక్తికి ఈ మూవీ నచ్చలేదట. అదే విషయం బయటకు చెప్పేశాడు. అయితే అలా చెప్పినందుకు అతనికి ఊహించని షాక్ ఎదురైంది. ప్రభాస్ ఫ్యాన్స్ అతనిని చితకగొట్టారు. ఈ సంఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. హైదరాబాద్ ఐమాక్స్ థియేటర్ వద్ద ఓ వ్యక్తి ఆదిపురుష్ మూవీ చూసి బయటకు వచ్చాడు. ఫస్ట్ మూవీ చూసి బయకు వచ్చిన వారిని మీడియా, యూట్యూబ్ చానెళ్లు మైకులు పట్టుకొని రెడీగా ఉండి, మూవీ ఎలా ఉందని అడిగారు. ఆ వ్యక్తిని కూడా అదేవిధంగా అడిగారు. అతను తనకు మూవీ నచ్చలేదు అని చెప్పాడు. అంతే, పక్కన ఉన్న ప్రభాస్ ఫ్యాన్స్ వెంటనే అతన్ని చితకబాదారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, ఇలాంటి సంఘటనే మరో చోట కూడా జరిగింది. ఓ వ్యక్తి భ్రమరాంబ థియేటర్ లో సినిమా చూడటానికి వచ్చి, హనుమంతుడి కోసం కేటాయించిన సీటులో వచ్చి కూర్చున్నాడు. అంతే, అతనిని తోటి ప్రేక్షకులు చితకబాదారు. అంతేకాదు, అక్కడి నుంచి లేపి, మరో చోట కూర్చోపెట్టారు. కాగా, అతను మద్యం సేవించి ఉన్నట్లు కూడా గుర్తించారు. ఈ ఆదిపురుష్ సినిమా కి ఓం రౌత్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ లో ప్రభాస్ రాముడి గా కనిపించగా, సీత గా కృతి సనన్ నటించింది. ఇక రావణాసురుడి గా సైఫ్ అలీఖాన్ నటించడం విశేషం.

## విజయ్‌దేవరకొండ సినిమాకు ఫ్యామిలీ స్టార్ పేరు పరిశీలన

ఐదేళ్ల కిందట వచ్చిన 'గీతా గోవిందం' సినిమా బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. ఈ ఒక్క సినిమాతో పరుశురామ్ పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. ఇక ప్రస్తుతం ఈ కాంబోలో మరో సినిమా తెరకెక్కుతుంది. ఇటీవలే పూజా కార్యక్రమాలు కూడా జరుపుకుంది. రేపో మాపో షూటింగ్ కూడా మొదలు కానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు ఫ్యామిలీ స్టార్ అనే పేరును పరిశీలనలో ఉంచినట్లు టాక్. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ దీనికి సంబంధించిన చర్చ మాత్రం సోషల్ మీడియాలో జరుగుతుంది. ఇక గీత గోవిందం తరహాలోనే హీరో క్యారెక్టర్ బలంగా వుంటూనే, అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగుతుందట. ఈ సినిమాలో సీతారామం బ్యూటీ మృనాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్నాడు.



## అవికాగోర్..ప్రధాన పాత్రలో 1920 : హారర్స్ ఆఫ్ ది ఆర్ట్

### ట్రైలర్‌ను ఆవిష్కరించిన నటుడు నాగార్జున



అవికా గోర్ ప్రధాన పాత్రలో కృష్ణ భట్ తెరకెక్కిస్తోన్న చిత్రం '1920: హారర్స్ ఆఫ్ ది ఆర్ట్'. సరైన అవకాశాల కోసం చూస్తున్న సమయంలో అవికాకి వచ్చిన గ్రేట్ చాన్స్ ఇది. ఇప్పటికే అమ్మడికి కెరీర్ టాలీవుడ్ చరమాంకదశలో ఉంది. ఈ నేపథ్యంలో హిందీ సినిమా లో ఛాన్స్ రావడం.. అది తెలుగు లోనూ రిలీజ్ అవ్వడంతో అవికా గోర్ పేరు మళ్లీ వినిపిస్తుంది. ఈ సినిమాకి మహేష్ భట్ కథ అందించడంతో పాటు నిర్మాణం లోనూ భాగమవుతున్నారు. విక్రమ్ భట్ తెరకెక్కించారు. ఈ సినిమా ప్రచారం కోసం మేకర్స్ కింగ్ నాగార్జునని రంగం లోకి దించినట్లు తెలుస్తుంది. ట్రైలర్ ని ఆయన చేతుల మీదుగానే లాంచ్ చేసారు. అనంతరం సినిమా ని ఉద్దేశించి కింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నాకు హారర్ సినిమాలు చూడాలంటే భయమేస్తుంది. కానీ ఈ సినిమా చూడాలనిపిస్తుంది. ట్రైలర్ చూస్తున్నంత సేపు నన్నొక నిశబ్దం అవహించినట్లు అయింది. నిజంగా భయపడ్డాను. అందుకే దాన్ని పోగొట్టుకోవడానికి నవ్వాను' అని అన్నారు. ఇటీవలి కాలం లో హిందీ సినిమాల్ని ప్రమోట్ చేయడానికి టాలీవుడ్ టాప్ స్టార్లు పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా రిలీజ్ ల్లో భాగంగా ఒకరి సినిమాల్ని మరొకరు ప్రమోట్ చేసుకోవాలి అన్న కాన్సెప్ట్ లో భా గంగా ఇలా ప్రచారానికి సహకరిస్తున్నారు. గతంలో 'లాల్ సింగ్ చడ్డా' సినిమాని నాగార్జు న..చిరంజీవి ప్రమోట్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రాన్ని అమీర్ ఖాన్ హిందీ లో ప్రమోట్ చేసారు. ఇక సల్మాన్ ఖాన్...సంజయ్ దత్ లాంటి వారు సౌత్ సినిమాల పై ఆసక్తి చూపిస్తున్నారు. ఇక్కడి సినిమాల్లో గెస్ట్ అప్పిరయన్స్ ఇస్తున్నారు. సల్మాన్ గాడ్ ఫాదర్ లో నటించడం..సంజయ్ దత్ 'కేజీఎఫ్-2' లో నటించడం తెలిసిందే. ప్రస్తుతం సైఫ్ అలీఖాన్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా సహా మరో తెలుగు సినిమా లో విలన్ పాత్ర పోషిస్తున్నారు.

## సూర్య న్యూ మువీ గ్లింప్స్ 28న విడుదల



రజనీ, కమల్ తర్వాత ఆ స్థాయిలో తెలుగులో క్రేజ్ ఉన్న నటుడు సూర్య. తమిళంలో సూర్యకు ఎంత పాపులారిటీ ఉందో తెలుగులోనూ అంతే ఉంది. ఆయన సినిమాలు రిలీజవుతున్నాయంటే ఇక్కడ కూడా భారీ రేంజ్ లో సెలబ్రేషన్స్ జరుగుతుంటాయి. గత కొంత కాలంగా సూర్య సినిమాలు కమర్షియల్‌గా సేఫ్ కాలేకపోతున్నాయి. గతేడాది భారీ అంచనాల మధ్య రిలీజైన ఈటీ తొలిరోజే నెగెటీవ్ టాక్ తెచ్చుకుని డిజాస్టర్ ఫలితం మూటగట్టుకుంది. ప్రస్తుతం సూర్య కంగువా అనే పీరియాడిక్ సినిమా చేస్తున్నాడు. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా గ్లింప్స్‌ను సూర్య బర్త్‌డే సందర్భంగా జూలై 28న విడుదల చేస్తున్నట్లు సమాచారం. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఇక ఈ సినిమాలో సూర్యను సరికొత్త అవతారంలో శివ చూపించనున్నాడు. దిశా పటానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చుతున్నాడు. యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## దృశ్యం-3కి మొదలైన సన్నాహాలు



మాలీవుడ్ ఫ్రాంచైజీ 'దృశ్యం' ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. మాలీవుడ్.. కోలీవుడ్.. టాలీవుడ్.. బాలీవుడ్ లో తిరుగులేని విజయాన్ని సాధించింది. ఈనేపథ్యంలో 'దృశ్యం-2' కూడా భారీ విజయం సాధించింది. దీంతో 'దృశ్యం-3'ని పాన్ ఇండియాలో భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగింది. అన్ని భాషల్లో ఈ చిత్రాన్ని ఒకేసారి చేయాలని సన్నాహాలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. పాత నటీనటులు..అదే టీమ్ ని కొనసాగించి సినిమాని ఒకే రోజు ప్రారంభించి దేశ వ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేసేలా మాతృక దర్శకుడు జీతూ జోసెఫ్ ఓ ప్రణాళికతో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఇప్పుడీ స్ట్రాటజీ అంతా పక్కకు తొలగిపోయినట్లు తాజా సమా చారం. ఈ చిత్రాన్ని ముందుగా మలయాళం..హిందీ భాషల్లోనే తెరకెక్కి ంచాలని దర్శకుడు నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఇక్కడ ఒకేసారి ప్రారం భించి రెండు భాషల్లోనూ ఒకేదేదికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారుట. వచ్చే ఏడాది సినిమా ప్రారంభం కానుందని దర్శకుడి సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. దీంతో తాజా నిర్ణయం మిగతా భాషల అభిమానులకు ట్విస్ట్ లా మారింది. హిట్ ఫ్రాంచైజీ కావడంతో అన్ని భాషల ప్రేక్షకులు మూడవ భాగం కోసం ఎంతో ఎజైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ ఆడియన్స్ లో ఆ ఉత్సా హం కనిపిస్తుంది. రెండు భాగాల్లోనూ విక్టరీ వెంకటేష్ హీరోగా నటిం చిన సంగతి తెలిసిందే. మొదటి భాగానికి శ్రీ ప్రియ రీమేక్ చేసారు. రెండవ భాగాన్ని మాత్రం జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. రెండు భాగాల్ని సురేష్ ప్రొడక్షన్స్ నిర్మించింది. రిలీజ్ తర్వాత భారీ లాభాలు దక్కించుకుంది. కానీ ఇప్పుడు మూడవ భాగం తెలుగులో ఉంటుందా? ఉండదా? అన్నది సందేహం గా మారింది. నేరుగా మాలీవుడ్ కంటెంట్ నే సౌత్‌లోఅన్ని భాషల్లో రిలీజ్ చేసి పాన్ ఇండియా సినిమాగా నిలపాలన్నది జీతూ జోసెఫ్ కొత్త ప్లాన్ అయిండొచ్చని గెస్సింగ్ తెరపైకి వస్తున్నాయి.

## ఓటిటిలోకి అన్నిమంచి శకునములే

రంగు, రూపం, నటన మూడు పుష్కలంగా ఉన్నా.. సంతోష్ శోభన్‌కు అదృష్టం మాత్రం ఆవగింజంత కూడా లేకుండా పోయింది. ఎంతో కష్టపడి చేసిన సినిమాలు సైతం బాక్సాఫీస్ దగ్గర భారీ డిజాస్టర్‌లు మూట గట్టుకున్నాయి. రెండేళ్ల క్రితం వచ్చిన ఏక్ మినీ కథతో సంతోష్ కాస్త లైమ్‌లోకి వచ్చాడు. నేరుగా ఓటీటీలో రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఇక ఈ సినిమా తర్వాత మళ్లీ ఎలాపుల బాట పడ్డాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా బ్యాక్ టు బ్యాక్ నాలుగు ఫ్లాపులు పలకరించాయి. పైగా అన్నీ పేరున్న సంస్థలలోనే సంతోష్ శోభన్ సినిమాలు చేశాడు. కానీ హిట్లు మాత్రం వరించడం లేదు. అన్ని మంచి శకునములే సైతం తొలి రోజే మిక్స్ టాక్ తెచ్చుకుని డిజాస్టర్ ఫలితం మూటగట్టుకుంది. ఈ సారి నందిని రెడ్డి కూడా సంతోష్‌ను కాపాడలేక పోయింది. టీజర్, ట్రైలర్‌లు సినిమాపై మంచి హైప్‌నే తీసుకొచ్చినా.. జనాలను మాత్రం థియేటర్‌లకు రప్పించలేకపోయాడు.

## ఫైనల్లో అడుగుపెట్టిన సాత్విక్ జోడీ



జకార్తా,జూన్17 : ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో భారత స్టార్ డబుల్స్ ద్వయం సాత్విక్‌రాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టీ జోడీ అదరగొట్టింది. సంచలన ఆటతో ఫైనల్లో అడుగుపెట్టింది. సెమీ ఫైనల్లో కాంగ్ మిన్ హయుక్ - సియో సియెంగ్ జే జోడీపై సాత్విక్ - చిరాగ్ అద్భుత విజయం సాధించారు. హోరాహోరీ పోరులో17-21, 21-19, 21-18తో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించారు. దాంతో, సూపర్ 1000 టోర్నమెంట్ ÷నైల్‌కు చేరిన మొదటి భారత జోడీగా రికార్డు సృష్టించారు. ÷రిలిర్నీ ఆరంభం నుంచి దుమ్మురేపుతున్న సాత్విక్ - చిరాగ్ జోడీ సెమిస్‌లో టాప్ డ్స్‌కు షాకిచ్చింది. ఫజర్ అల్‌ఫియన్, ముహహ్మద్ రియాన్ అర్డియాంటోపై అద్భుత విజయం సాధించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ సెమీఫైనల్లో తలపడనున్నాడు. మరో భారత ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లోనే ఇంటి దారి పట్టిన విషయం తెలిసిందే. మహిళల సింగిల్స్‌లో పతకం తెస్తుందనుకున్న పీవీ సింధు రెండో రౌండ్ దాటలేకపోయింది.

## యాషెస్ సీరిస్‌గోల్డెన్ డక్ అయిన లబూషేన్



మెల్‌బోర్న్,జూన్17 : టెస్టు క్రికెట్‌లో వరల్డ్ నంబర్ 1 ఆటగాడు మార్నస్ లబూషేన్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. క్రీజులో పాతుకుపోయి పరుగలు వరద పారించడంలో ఈ ఆస్ట్రేలియన్ బ్యాటర్ సిద్ధహస్తుడు. అలాంటిది ఈ స్టార్ ప్లేయర్ యాషెస్ సిరీస్‌లో ఊహించని రికార్డు సాధించాడు. తొలి టెస్టులో గోల్డ్‌ను డక్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చి ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. ఐదేళ్ల తన టెస్టు కెరీర్‌లో లబూషేన్ గో÷-డలెన్ డక్‌గా పెవిలియన్ చేరడం ఇదే మొదటిసారి. 2018లో పాకిస్థాన్‌పై లబూషేన్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. రెండో రోజు తొలి సెషన్‌లో స్టువార్ట్ బ్రాడ్ ఆసీస్‌కు షాకిచ్చాడు. డేవిడ్ వార్నర్(9)ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత బంతికే లబూషేన్ కీపర్ బెయిర్‌స్టోకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దాంతో, ఆసీస్ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఉస్మాన్ ఖవాజా(36), స్టీవ్ స్మిత్(15) ఆడుతున్నారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 330పరుగులు వెనకబడి ఉంది. ఎడ్జ్‌బాస్టన్ యాషెస్ తొలి టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొదటి ఇన్నింగ్స్‌ను 393/8 వద్ద డిక్లేర్ చేశాడు. జో రూట్(118 నాటౌట్) సెంచరీ అనంతరం స్టోక్స్ అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేస్తున్నట్టు ప్రకటించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 14 పరుగులు చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో పెనర్ బెన్ డకెట్(12) తక్కువకే వెనుదిరిగినా మరో ఓపెనర్ జాక్ క్రాలే(61) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఓలీ పోప్(31), హ్యారీ బ్రూక్(31) త్వరగా పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన జానీ బెయిర్‌స్టో(78), రూట్‌తో కలిసి ధనాధన్ ఆడాడు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు

## ప్రణాళికను సిద్ధం చేయండి: సిఎస్



విజయవాడ,జూన్17 : వచ్చే అక్టోబరు 2వ తేదీ జాతి పిత మహాత్మాగాంధీ జయంతి నాడు ప్రారంభించ ప్రతిపాదించిన 'ఆడుదాం ఆంధ్ర' పేరిట నిర్వహించనున్న క్రీడా సంబరాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు,2023-2028 క్రీడా పాలసీపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్ర క్రీడల శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల,అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకూ ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఇందుకు గాను గ్రామ,మండల స్థాయిల్లో అనువైన క్రీడా ప్రాంగణాలు,మైదానాలను గుర్తించి వాటిని వివిధ క్రీడల నిర్వహణకు వీలుగా అన్ని విధాలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అంతే గాక ఈక్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు వీలుగా గ్రామ స్థాయి నుండి ప్రజలు ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సాహించాలని సూచించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్,బాడ్మింటన్, వాలీబాల్,కోకో,కబడ్డి వంటి క్రీడలతో పాటు ఇతర సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించేలా కార్యాచరణను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదే విధంగా 2023-2028 రాష్ట్ర క్రీడా విధానం గురించి కూడా సిఎస్ అధికారులతో సమీక్షించారు. వివిధ క్రీడా కారులను ప్రోత్సహించేందుకు అదే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా వివిధ క్రీడా పరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక గ్రామ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యేలా మరీ ముఖ్యంగా ప్రతిభ గల క్రీడా కారులను ప్రోత్సాహించే విధంగా నూతన క్రీడా పాలసీ ఉండేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో రాష్ట్ర క్రీడలు,యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ మోహన్,రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్,సియం కార్యదర్శి ఆర్.ముత్యాల రాజు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విసి అండ్ ఎండి కె.హర్షవర్ధన్ తదితరులు పాల్గొనగా, వీడియో లింక్ ద్వారా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు,కెఎస్.భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌పై అతిథ్య బంగ్లాదేశ్ రికార్డు విజయం

## 89 ఏళ్లలో అతి పెద్ద విజయాన్ని నమోదు

### ఆఫ్ఘనిస్థాన్‌పై 546 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం

ఢాకా,జూన్17 : ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో అతిథ్య బంగ్లాదేశ్ రికార్డు విజయం సాధించింది. ఈ విజయంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో గత 89 ఏళ్లలో అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. మొత్తంగా ఇది మూడో అతిపెద్ద విజయం. వన్‌సైడేడ్‌గా ముగిసిన ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై 546 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో చెలరేగిన నజ్ముల్ హుస్సేన్ శాంటో (146, 124) బంగ్లాదేశ్ విజయంతో కీలకపాత్ర పోషించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ధాటిగా ఆడిన శాంటో వన్డే తరహా బ్యాటింగ్‌తో దుమ్మురేపాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు.. శాంటో (175 బంతుల్లో 146 పరుగులు.. 23 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీతో చెలరేగడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 382 పరుగులు చేసింది. ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ (76.. 9 ఫోర్లు) కూడా హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. మెహిదీ హసన్ మిరాజ్ (48), ముష్ఫియర్ రహీ(47) కూడా రాణించారు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో నిజత్ మసూద్ 5 వికెట్లతో సత్తా చాటాడు. 16 ఓవర్లు బౌలింగ్ చేసిన మసూద్ దాదాపు 5 ఎకానమీతో 79 పరుగులు ఇచ్చినప్పటికీ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటర్ల దారుణ వైఫల్యంతో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు బ్యాటర్లలో ఏ ఒక్కరు కనీసం 40 పరుగుల మార్కు అందుకోలేకపోయారు. బంగ్లా బౌలర్లలో ఎబాడోత్ హుస్సేన్ 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 236 పరుగుల భారీ అధిక్యం లభించింది. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ నజ్ముల్ హుస్సేన్ శాంటో ( 151 బంతుల్లో 124 పరుగులు.. 15 ఫోర్లు) సెంచరీతో దుమ్ములేపాడు. శాంటోకు తోడు మోమినుల్ హక్ (145 బంతుల్లో 121 పరుగులు.. 12 ఫోర్లు, ఒక సిక్సర్) కూడా సెంచరీతో చెలరేగాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన మోమినుల్ సెంచరీతో నాటౌట్‌గా నిలిచాడు. శాంటో, మోమినుల్ విధ్వంసంతో ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లు తేలిపోయారు. దీంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు 5పైగా రన్ రేటుతో పరుగులు పెట్టింది. వీరికి తోడు జాకీర్ హుస్సేన్ (71), లిటన్ దాస్ (66) హాఫ్ సెంచరీతో రాణించారు. దీంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 425 పరుగుల వద్ద బంగ్లాదేశ్ స్కోర్ బోర్డును డిక్లేర్ చేసింది. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ముందు బంగ్లాదేశ్ జట్టు 662 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఉంచింది. అయితే సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బ్యాటర్లు దారుణంగా విఫలమవడంతో ఈ భారీ లక్ష్యాన్ని చేధించేందుకు



ఆఫ్ఘన్ టీం కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. 115 పరుగులకే కుప్పకూలింది. దీంతో 546 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్ 4 వికెట్లు పడగొట్టాడు. కాగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆఫ్ఘనిస్థాన్ జట్టు కనీసం 200 మార్కు అందుకోకపోవడం గమనార్హం. రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో దుమ్మురేపిన నజ్ముల్ హుస్సేన్ శాంటోకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా టెస్ట్ క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా ఇది మూడో అతిపెద్ద విజయం. గత 89 ఏళ్లలో ఇదే అతిపెద్ద విజయం. ఈ జాబితాలో ఇంగ్లండ్ మొదటి స్థానంలో ఉంది. 1928లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ జట్టు 675 పరుగులు తేడాతో గెలిచింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా 562 పరుగుల తేడాతో గెలిచింది. ఇది రెండో అతిపెద్ద విజయం.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com